శనివారం
10 ఆగస్టు 2024

ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 8
సంచిక : 97
పేజీలు : 6
వెల : 3/-

Website: www.subhatelangana.in

RNI-TELTEL/2017/72695

# శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar


## విద్యాసంస్థల్లో హిజాబ్‌లు ధరించొచ్చు

- సుప్రీం సంచలన తీర్పు
- విద్యార్థినులు ఏం ధరించాలో కాలేజీలు నిర్ణయిస్తే మహిళా సాధికారికత మాటేంటి
- కళాశాలలో అందరూ సమానమని, మతాల ప్రదర్శనకు అది వేదిక కాకూడదు
- "అమ్మాయిలు ఏం ధరించాలనేది వారి వ్యక్తిగత నిర్ణయం



## కాంగ్రెస్ పునాదులను బీజేపీ, జేడీఎస్ పెకిలించలేవు

- డిప్యూటీ సీఎం డీకే శివకుమార్
- తాము సిద్ధరామయ్య వెన్నంటి ఉంటాం
- కర్నాటకలో మరోసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఐక్యంగా పనిచేస్తాం
- జేడీఎస్ పార్టీ అగ్రనాయకత్వం వారి ఎమ్మెల్యేలను ఎదిగేందుకు అనుమతించదు





## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

- బంగ్లాదేశ్‌లో హిందువుల మైనారిటీల కోసం కేంద్రం చొరవ..
- కమిటీని ఏర్పాటు చేసిన హోంమంత్రిత్వ శాఖ
- మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఐదుగురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ
- భారతీయులు, హిందువులు, మైనార్టీల భద్రతను పర్యవేక్షించనున్న కమిటీ
- బంగ్లాదేశ్‌లో హిందూ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు

# తెలంగాణ ఫ్యూచర్ స్టేట్

- తెలంగాణకు ట్యాగ్‌లైన్ ఖరారు చేసిన రేవంత్
- హైదరాబాద్ పునర్నిర్మాణ ప్రాజెక్టులకు పర్యాయపదమిది
- రండి.. అంతా కలిసి సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం
- అమెరికాలో ఏఐ రౌండ్ టేబుల్ సదస్సులో ముఖ్యమంత్రి పిలుపు
- మీరు పెట్టే ప్రతి రూపాయికి మంచి ప్రతిఫలం ఉంటుందని భరోసా
- అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌తో సమావేశం
- హైదరాబాద్‌లో ఆమ్జెన్ రిసెర్చి సెంటర్.. 3000 మందికి కొలువులు



**శుభ తెలంగాణ హైదరాబాద్**

తెలంగాణకు 'ఫ్యూచర్ స్టేట్' అనే ట్యాగ్‌లైన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖరారు చేశారు. ఈ ఫ్యూచర్ స్టేట్ ప్రాజెక్టుల్లో భాగస్వామి అయ్యేందుకు ప్రముఖ టెక్ దిగ్గజం అడోబ్ సంస్థ సానుకూలత వ్యక్తం చేసింది. హైదరాబాద్‌లో రిసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ప్రముఖ బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ సిద్ధమైంది. ఈ ఏడాది చివర్లో ప్రారంభమయ్యే ఈ రిసెర్చి సెంటర్లో 3000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అలాగే.. కృత్రిమమేధ ఆధారంగా పనిచేసే తదుపరి - మిగతా3లో



## 'సుంకిశాల'.. సీఎం అసమర్థతే

- జ్యుడీషియల్ విచారణ జరపాలి..నిర్మాణసంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలి: కేటీఆర్
- ప్రమాదంపై సీఎంకు సమాచారం లేదా?
- ఉద్దేశపూర్వకంగానే రహస్యంగా ఉంచారా?
- సమాచారం తెలిస్తే అసెంబ్లీలో చెప్పలేదేం?
- ప్రభుత్వం తప్పు లేకుంటే దాపరికమెందుకు?
- కాంగ్రెస్ ఆలోచన విధానంలోనే లోపం
- ఇది మూర?పు ప్రభుత్వం: కేటీఆర్ ఫైర్

**శుభ తెలంగాణ హైదరాబాద్**

సుంకిశాల ప్రమాదానికి మున్సిపల్ శాఖ బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఫల్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు తీవ్ర ఆరోపణ చేశారు. ఈ ప్రమాదంపై జ్యుడీషియల్ విచారణ చేయించాలని, నిర్మాణ సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో - మిగతా3లో

## పూడికతీతతో పూర్వస్థితి

ప్రాజెక్టులకు నష్టం వాటిల్లకుండా పూడిక తీయాలి



- వచ్చే ఇసుకతో ప్రభుత్వానికి ఆదాయం
- మట్టిని రైతులకు ఉచితంగా ఇవ్వాలి
- 14లోగా ప్రతిపాదనలు అందించాలి
- మంత్రివర్గ ఉపసంఘం ఆదేశం

**శుభ తెలంగాణ హైదరాబాద్**

ప్రాజెక్టులకు నష్టం వాటిల్లకుండా పూడికతీత పనులు చేపట్టాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. ప్రాజెక్టుల రక్షణలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ ఉండరాదని స్పష్టం చేసింది. ప్రాజెక్టులకు ఏటా వచ్చే భారీ వరదతోపాటు పూడిక కూడా వచ్చి చేరుతోందని తెలిపింది. దీంతో ప్రాజెక్టుల సామర్థ్యం తగ్గుతున్నందున.. పూడికతీతతో పూర్వస్థితిని పునరుద్ధరించాలని - మిగతా3లో

# ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ ప్రభుత్వం దోచుకుంది



- రీ డిజైన్ పేరుతో సీతారామ ప్రాజెక్టుకు రూ. 18వేల కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం పనులు చేపట్టి రూ.8 వేల కోట్ల ప్రజల సొమ్మును కాజేసింది
- కాళేశ్వరం, ఇరిగేషన్‌లో ప్రజల సొమ్ము లూఠీ చేశారని ఆరోపణలు
- రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు అన్ని సాగులోకి తెచ్చి రైతులకు ఉపయోగపడాలని శరవేగంగా పనులు చేస్తున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**శుభ తెలంగాణ ఖమ్మం**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోచుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. శుక్రవారం నాడు ఏన్కూర్ వద్ద సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రీ డిజైన్ పేరుతో సీతారామ ప్రాజెక్టుకు రూ. 18వేల కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం పనులు చేపట్టి రూ.8 వేల కోట్ల ప్రజల సొమ్మును కాజేసిందని విమర్శించారు. కాళేశ్వరం, ఇరిగేషన్‌లో ప్రజల సొమ్ము లూఠీ చేశారని ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు అన్ని సాగులోకి తెచ్చి రైతులకు ఉపయోగపడాలని శరవేగంగా పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సీతారామతో లక్షా 35 వేల ఎకరాలు వైరా, లంకా సాగర్ ప్రాజెక్ట్‌లు మైనర్ ఇరిగేషన్‌లో అనుసంధానం చేస్తున్నామని అన్నారు. ఈ నెల 15వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తారని - మిగతా3లో



## అలాంటి ప్రతిపాదనేదీ లేదు

- బెంగళూరుకు మెట్రో సిటీ హోదాపై కేంద్రం
- సాధారణంగా ఒక నగరానికి మెట్రోపాలిటన్ సిటీ హోదా ఉంటే హౌస్ రెంట్ అలవెన్స్‌పై అదనంగా 10 శాతం పన్ను మినహాయింపు లభిస్తుంది
- ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా నగరాలకు మాత్రమే మెట్రో పాలిటన్ సిటీ హోదా ఉన్నది.

## ఆగస్టు 15న రైతులను రుణ విముక్తి చేస్తాం

- లక్షన్నర వరకు రుణం ఉన్న వాళ్ళందరికి నేరుగా 12289 కోట్లు 16.29 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేశాం
- రెండు లక్షల వరకు ఆగష్టు 15లోపు చేస్తామని స్పష్టం
- ఇందిరమ్మ రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నాం
- రాష్ట్ర బడ్జెట్‌లో రుణ మాఫీ ఒక్కటే కాదు...
- రైతు భీమాకి సంబంధించి ఒక వెయ్యి , 500 కోట్లు రైతుల తరుపున ప్రభుత్వం కడుతుంది
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**శుభ తెలంగాణ హైదరాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 2 లక్షల రైతుల రుణ మాఫీ చేస్తాం అని హామీ ఇచ్చామని.. చేసి చూపిస్తున్నామని తెలిపారు. జూలై 15 న జీవో ఇచ్చామని.. 18 జూలైన ఒక లక్ష రూపాయల రుషమాఫీ 6,983 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రెండవ సారీ రూ.6190.02 కోట్లతో జూలై మాసంలో మళ్ళీ విడుదల చేశామన్నారు. - మిగతా3లో



# విద్యాసంస్థల్లో హిజాబ్‌లు ధరించొచ్చు

**ఢిల్లీ:** కళాశాల క్యాంపస్‌లలో విద్యార్థులు హిజాబ్‌లు ధరించడాన్ని నిషేధిస్తూ ముంబయికి చెందిన ఓ ప్రైవేట్ కాలేజీ ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. హిజాబ్‌పై నిషేధం విధిస్తే మహిళా సాధికారత ఎలా సాధ్యపడుతుందని కళాశాల యాజమాన్యాన్ని కోర్టు ప్రశ్నించింది. హిజాబ్ ధరించేందుకు ముస్లిం విద్యార్థినులకు అనుమతించింది. ఈ కేసుపై గతంలో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై కూడా సుప్రీం స్టే విధించింది. కళాశాల యాజమాన్యం తీరుపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.



ఏం ధరించాలేనేది మీరెలా నిర్ణయిస్తారు.. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. విద్యార్థినులు ఏం ధరించాలో కాలేజీలు నిర్ణయిస్తే మహిళా సాధికారికత మాటేంటని ప్రశ్నించింది. కళాశాలలో అందరూ సమానమని, మతాల ప్రదర్శనకు అది వేదిక కాకూడదనే ఉద్దేశంతోనే తాము హిజాబ్‌ని నిషేధించామని.. చెంబూరు(ముంబయి) కళాశాల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. పేర్లల్లో కూడా మతం ఉంటుందని.. మరి దాన్ని ఎలా తొలగిస్తారని కళాశాల యాజమాన్యాన్ని తిరిగి ప్రశ్నించింది. "అమ్మాయిలు ఏం ధరించాలనేది వారి వ్యక్తిగత నిర్ణయం. దేశంలో అనేక మతాల ప్రజలు నివసిస్తున్న విషయం కళాశాల యాజమాన్యానికి తెలియదా? స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లకుపైనే అవుతున్నా.. ఇప్పటికీ ఇలాంటి అంశాలపై చర్చ రావడం దురదృష్టకరం. మేం ఇచ్చిన ఉత్తర్వులను దుర్వినియోగం చేయకూడదు" అని కోర్టు తదుపరి విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది. కాలేజ్‌లో హిజాబ్ నిషేధంపై పలువురు విద్యార్థినులు సుప్రీం తలుపుతట్టగా.. తాజాగా ధర్మాసనం తీర్పు వెలువరించింది. ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులను ఎవరూ దుర్వినియోగం చేయరాదని అలాంటిదేమైనా జరిగితే తమని ఆశ్రయించవచ్చని.. విద్యా సంఘాలకు సూచించింది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం 'ఎన్‌జీ ఆచార్య అండ్ డీకే మరాఠే కాలేజీ'ని నిర్వహిస్తున్న చెంబూర్ ట్రాంబే ఎడ్యుకేషన్ సొసైటీకి నోటీసులు జారీ చేసింది. నవంబర్ 18లోగా ఈ అంశంపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనార్టీలపై దాడులు జరుగుతుండటంతో నరేంద్రమోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మైనార్టీలపై దాడుల ఘటన మీద భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లోని పరిస్థితులను... సరిహద్దులో నెలకొన్న పరిస్థితులను సమీక్షించేందుకు కేంద్రం ఐదుగురు సభ్యులతో ఓ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో భారతీయులు, హిందువులు, ఇతర మైనార్టీల భద్రతను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. బీఎస్‌ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఈ కమిటీని నియమించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ వెల్లడించింది.



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా దేశం వీడిన అనంతరం హింసాకాండ కొనసాగుతూనే ఉన్నది. ఈ క్రమంలో కేంద్రం చొరవ తీసుకున్నది. అక్కడి హిందువులు, మైనారిటీలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఓ కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో నివాసం ఉంటున్న భారతీయులు, హిందువులు, మైనారిటీల భద్రత, సౌకర్యాలకు సంబంధించి అక్కడి హోంమంత్రిత్వ శాఖ అధికారులతో ఈ కమిటీ చర్చలు జరుపనున్నది. భారత్ %-% బంగ్లాదేశ్ సరిహద్దులో భద్రత, ప్రస్తుత పరిస్థితులను సైతం సమీక్షించనున్నది. బంగ్లాలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మోదీ ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఈస్ట్ జోన్ ఏడీజీని కమిటీకి చైర్మన్‌గా నియమించారు. బీఎస్‌ఎఫ్ సౌత్ బెంగాల్ ఐజీ, ఐజీ బీఎస్‌ఎఫ్ త్రిపుర, ఇండియన్ ల్యాండ్ పోర్ట్స్ అథారిటీకి చెందిన ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ సభ్యుడు, సెక్రటరీ సభ్యులుగా ఉంటారు.

వాస్తవానికి ఇస్లామిక్ ఛాందసవాదులు బంగ్లాదేశ్‌లోని హిందూ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులకు తెగబడుతున్నారు. సోమవారం మొదలైన దాడుల్లో ఇప్పటి వరకు వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. దాడుల భయంతోనే అనేక కుటుంబాలు మూకుమ్మడిగా వలస వెళ్లాల్సి వస్తున్నది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌లోని హిందువులు భారత్‌లోకి వచ్చేందుకు యత్నిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ సరిహద్దులోని ఠాకూర్‌గావ్, పంచగఢ్ ప్రాంతాలకు వేలాది మంది హిందువులు చేరుకున్నారు. పలుచోట్ల ఇండ్లు, దుకాణాలతో పాటు దేవాలయాల్లోని విలువైన వస్తువులను సైతం దుండగులు దోచుకు వెళ్తున్నట్లు సమాచారం. అక్కడే ఉంటే చంపేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు. అయితే, బంగ్లాదేశ్ బోర్డ్ గార్డ్ సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నా హిందూ కుటుంబాలు స్వదేశానికి వెళ్లేందుకు సిద్ధంగా లేవని.. అయితే, భారత సరిహద్దుల్లోకి ప్రవేశించేందుకు వీసాలు లేవని అలోఖవ సంఘ అధ్యక్షుడు మోజక్రుల్ ఆలం కొచ్చి తెలిపారు. ప్రస్తుతం సరిహద్దుల్లో 5వేల మంది వరకు ఉన్నట్లుగా చెప్పారు.

అక్కడి భారతీయులు, హిందువులు, మైనార్టీల భద్రత, సౌకర్యాలకు సంబంధించి అక్కడి హోంమంత్రిత్వ శాఖ అధికారులతో ఈ కమిటీ చర్చలు జరుపుతుంది. ఈ కమిటీలో బీఎస్‌ఎఫ్ సౌత్ బెంగాల్ ఐజీ, ఐజీ బీఎస్‌ఎఫ్ త్రిపుర, ఇండియన్ ల్యాండ్ పోర్ట్స్ అథారిటీకి చెందిన ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ సభ్యుడు, సెక్రటరీ సభ్యులుగా ఉంటారు. బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్కడి మైనార్టీ వర్గాల భద్రత కోసం ఈ కమిటీని ఏర్పాటు చేశామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు. ఇస్లామిక్ ఛాందసవాదులు బంగ్లాదేశ్‌లోని హిందూ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారు. సోమవారం మొదలైన దాడుల్లో ఇప్పటి వరకు వందలాది మంది మృతి చెందారు. దాడుల భయంతో హిందువులు సహా చాలా మైనార్టీ కుటుంబాలు మూకుమ్మడిగా వలస బాట పట్టాయి. వారు భారత్‌లోకి వచ్చేందుకు యత్నిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ సరిహద్దులోని ఠాకూర్‌గావ్, పంచగఢ్ ప్రాంతాలకు వేలాదిమంది హిందువులు చేరుకున్నారు. పలుచోట్ల ఇళ్లు, దుకాణాలతో పాటు దేవాలయాల్లోని విలువైన వస్తువులను సైతం దుండగులు దోచుకువెళ్లినట్లుగా తెలుస్తోంది. అక్కడే ఉంటే చంపేస్తామని బెదిరిస్తున్నారని వాపోతున్నారు.

## ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు.. ఉభయసభలు నిరవధిక వాయిదా



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి ఇక ఈ సమావేశాల్లో పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా నీట్ లీకేజీ వ్యవహారం, రైల్వే భద్రత తదితర అంశాలు ఉభయ సభలను కుదిపేశాయి. పార్లమెంట్ సమావేశాలు గత నెల 22 నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలి రోజు 2023-24 ఆర్థికసర్వేను ఆర్థిక మంత్రి లోక్ సభలో ప్రవేశపెట్టారు. 'భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటూ భారత ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు పటిష్టంగా ఉంది' అని ఈ ఆర్థిక సర్వేలో పేర్కొన్నారు. ఆ తర్వాత 23వ తేదీన 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఎన్డీయే కూటమి ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్‌పై ఉభయ సభల్లో వాడీవేడిగా చర్చ కొనసాగింది. చర్చ అనంతరం కేంద్ర బడ్జెట్‌కు సభ ఆమోదం తెలిపింది. ఇక ఈ సమావేశాలు ఆగస్టు 12వ తేదీ వరకూ కొనసాగుతాయని ప్రభుత్వం ముందే ప్రకటించినప్పటికీ ఉభయ సభలు ముందుగానే నిరవధికంగా వాయిదా పడ్డాయి.

## శభాష్ తల్లి.. వయనాడ్‌కి విరాళం కోసం
# 3 గంటలపాటు భరతనాట్యం

**తిరువనంతపురం:** కేరళలోని వయనాడ్ జిల్లాలో ప్రకృతి విపత్తు చూపిన విలయం అంతాఇంతా కాదు. కొండచరియలు విరిగిపడిన ఘటనలో 417 మందికిపైగా చనిపోగా.. 150 మందికిపైగా మృతదేహాల ఆచూకీ ఇంకా లభించలేదు. సర్వస్వం కోల్పోయిన బాధితుల కోసం విరాళాలందించేందుకు ప్రముఖులు ముందుకొచ్చారు. తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రభుత్వం తరఫున రూ. 5 కోట్లు, తమిళ స్టార్ హీరోలు, టాలీవుడ్ నుంచి రెబల్ స్టార్ ప్రభాస్ రూ. 2కోట్లు, మెగాస్టార్ చిరంజీవి, రాంచరణ్ కలిపి రూ. కోటి, అల్లుఅర్జున్ రూ.25 లక్షలు అందించారు. వీరితోపాటు కంపెనీల అధినేతలు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు ఇంకా ఎందరో వయనాడ్ బాధితులను ఆదుకోవడానికి ముందుకొచ్చారు. సామాన్యులు సైతం విరాళాలు అందించడానికి ముందుకొచ్చారు. అయితే తమిళనాడుకి చెందిన ఓ బాలిక(13) తన వంతు సాయంగా వయనాడ్ బాధితుల కోసం ఏదైనా చేయలనుకుంది. ఇందుకోసం అనూహ్య నిర్ణయం తీసుకుంది. తనకు వచ్చిన కళతో విరాళాలు సేకరించింది. ఆ నగదును కేరళ సీఎం పినరయి విజయన్‌కి అందించి ఎనలేని స్ఫూర్తిని నింపింది. హరిణి శ్రీ అనే బాలిక వయనాడ్ దుర్ఘటన జరిగినప్పటి నుంచి పేపర్లు, టీవీల్లో విషాదకర వార్తలు చూస్తూ తీవ్ర మనోవేదనకు గురయ్యేది. బాధిత కుటుంబాలకు తన వంతుగా ఏదైనా చేయాలని భావించేది. అలా ఓ సాహస నిర్ణయం తీసుకుంది. ఏకంగా 3 గంటలపాటు నిరంతరాయంగా భరతనాట్యం చేసి రూ.15 వేల విరాళాలను సేకరించింది. ఆ మొత్తాన్ని సీఎండీఆర్ఎఫ్‌కి అందించింది. విషయం తెలుసుకున్న సీఎం విజయన్ బాలికను తన కార్యాలయానికి పిలిపించుకొని ఆమె భరత నాట్య నృత్య ప్రదర్శనను చూశారు. చిన్నవయసే అయినా అంత పెద్ద మనసుతో అతి కష్టమైన పని చేసి విరాళాలు సేకరించడంపై ఆయన భావోద్వేగానికి గురయ్యారు. బాలికను అభినందించి.. కాసేపు ముచ్చటించారు. కాగా.. హరిణి రగిల్చిన స్ఫూర్తి అందరికీ ఆదర్శంగా నిలిచింది. నెటిజన్లు హరిణిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. బాధితుల కన్నీరు తుడవడానికి చిట్టి చేతులతో ఇచ్చిన ఆ విరాళం ఎంతో గొప్పదని వారు అంటున్నారు.



**జాతీయ విపత్తుగా ప్రకటించాలి..**

కాగా వయనాడ్ దుర్ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్రాన్ని కోరినట్లు సీఎం పినరయి విజయన్ శుక్రవారం తెలిపారు. విపత్తు తీవ్రతను పరిశీలించి నివేదిక సమర్పించేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తొమ్మిది మంది సభ్యులతో కమిటీని నియమించిందని చెప్పారు. జులై 30న వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన కారణంగా నష్టపోయిన వారికి సాయం చేసేందుకు దేశ నలుమూలల నుంచి ముందుకువచ్చారు. కుండపోత వర్షాల కారణంగా వయనాడ్‌లోని ముండక్కై, చూరల్‌మల గ్రామాల్లో కొండచరియలు విరిగిపడి, ఇళ్లు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద 400లకుపైగా ప్రజలు చిక్కుకున్నారు. ఈ విపత్తులో ఇప్పటివరకు 417 మంది మరణించారు. ఈ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని రాహుల్ గాంధీ సహా ప్రతిపక్ష నేతలు పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం (ఆగస్టు 10) వయనాడ్‌లో పర్యటించనున్నారు. అక్కడే ప్రధాని మోదీ కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. కాగా విపత్తును ఎదుర్కొనేందుకు తమకు అన్ని రకాలుగా సాయం చేస్తోందని విజయన్ తెలిపారు.

## నీట్ పీజీ ఎగ్జామ్‌ను వాయిదా వేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్ట్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** ఈ ఆదివారం జరగాల్సిన నీట్ పీజీ ఎగ్జామ్‌ను వాయిదా వేయాలంటూ కొంతమంది విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ కొట్టివేసింది. పరీక్షను వాయిదా వేయడానికి నిరాకరించింది. దాదాపు 2 లక్షల మంది అభ్యర్థుల భవిష్యత్‌ను ప్రమాదంలో పడేయలేమని వ్యాఖ్యానించింది. కాగా నీట్-యూజీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా జూన్ 23న పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల ప్రవేశ పరీక్షను వాయిదా వేశారు. కాగా నగరాల్లో తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవడం కష్టమని పేర్కొంటూ పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ పలువురు విద్యార్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎగ్జామ్ కేంద్రాలకు చేరుకోవడం చాలా మంది విద్యార్థులకు చాలా కష్టంగా ఉందని పేర్కొన్నారు. ఏ నగరంలో పరీక్ష కేంద్రం ఉంటుందనేది జులై 31న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బీఈఎంఎస్) అధికారులు తెలిపారని పేర్కొన్నారు. ఇక ఆదివారం నిర్వహించాల్సిన పరీక్షా కేంద్రం సమాచారాన్ని గురువారం వెల్లడించారని విద్యార్థుల తరపు న్యాయవాది వాదించారు. రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించాలని నిర్ణయించారని, అయితే 'స్కోర్స్ నార్మలైజేషన్ ఫార్ములా'ను ఇంకా వెల్లడించలేదని పేర్కొన్నారు. వాదనలు విన్న సుప్రీంకోర్ట్ పరీక్షను వాయిదా వేసేందుకు నిరాకరించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జడ్జిలు మనోజ్ మిశ్రా, జేబీ పార్దివాలాలతో కూడిన ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. పరీక్షకు కేవలం 2 రోజుల ముందు వాయిదా వేయాలని ఆదేశించలేమని తేల్చిచెప్పింది.

## అలాంటి ప్రతిపాదనేదీ లేదు



బెంగళూరుకు మెట్రో పాలిటన్ సిటీ హోదా ఇవ్వాలనే విషయంలో తమ ముందుకు ఎలాంటి ప్రతిపాదన రాలేదని కేంద్రం స్పష్టం చేసింది. బెంగళూరుకు మెట్రో సిటీ హోదా ఇవ్వాలనే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉందా.. లేదా..? అని లోక్‌సభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి లోక్‌సభలో సమాధానం ఇచ్చారు. సాధారణంగా ఒక నగరానికి మెట్రోపాలిటన్ సిటీ హోదా ఉంటే హౌస్ రెంట్ అలవెన్స్‌పై అదనంగా 10 శాతం పన్ను మినహాయింపు లభిస్తుంది. ఇప్పుడు మన దేశంలో ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా నగరాలకు మాత్రమే మెట్రో పాలిటన్ సిటీ హోదా ఉన్నది. ఆ నగరాల్లో పన్ను చెల్లింపుదారులకు హెచ్‌ఆర్‌ఏపై 10 శాతం అదనంగా పన్ను మినహాయింపు సదుపాయం ఉన్నది.

## కాంగ్రెస్ పునాదులను బీజేపీ, జేడీఎస్ పెకిలించలేవు




కర్నాటకలో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బీజేపీ, జేడీఎస్ కుట్ర పన్నుతున్నాయని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఆరోపించారు. మైసూర్‌లో శుక్రవారం జరిగిన జన్ ఆందోళన యాత్రను ఉద్దేశించి డీకే శివకుమార్ మాట్లాడారు. తాము సిద్ధరామయ్య వెన్నంటి ఉంటామని, కర్నాటకలో మరోసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఐక్యంగా పనిచేస్తామని చెప్పారు. ప్రజ్వల్ రేవణ్ణ కేసులో కేంద్ర మంత్రి, జేడీయూ నేత హెచ్‌డీ కుమారస్వామి ఏం అన్నారనే వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. జేడీఎస్ పార్టీ అగ్రనాయకత్వం వారి ఎమ్మెల్యేలను ఎదిగేందుకు అనుమతించదని అన్నారు. వారంతా జేడీఎస్ అగ్రనాయకత్వం కనుసన్నల్లో పనిచేయాల్సిందేనని చెప్పారు. కాంగ్రెస్ పునాదులను బీజేపీ, జేడీఎస్‌లు పెకిలించలేవని స్పష్టం చేశారు. అన్యాయం తలపెట్టిన వారు, పేదల వ్యతిరేకులపైనే తమ పోరాటమని డీకే శివకుమార్ పేర్కొన్నారు. కాగా, కాంగ్రెస్ జన్ ఆందోళన యాత్రలో భాగంగా మైసూర్ వేదికగా కర్నాటక సీఎం సిద్ధరామయ్య శుక్రవారం బీజేపీ, జేడీఎస్ నేతలపై విమర్శలు గుప్పించారు. రాజ్‌భవన్ కేంద్రంగా వారు (బీజేపీ-జేడీఎస్) తనకు వ్యతిరేకంగా కుట్ర పన్నారని ఆరోపించారు. తనకు భూమి కేటాయించాలని తాను తన పలుకుబడిని ఉపయోగించానని బీజేపీ, జేడీఎస్ నేతలు ఆరోపిస్తున్నారని అన్నారు.

## కనువిందు చేస్తున్న 'బ్రహ్మ కమలం'

**చెన్నై:** తిరుపత్తూర్‌లో ఏడాదికి ఒకసారి పూసే బ్రహ్మ కమలం విరబూసింది. తిరుపత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని పూంగావనత్తమ్మన్ ఆలయ వీధికి చెందిన అన్బు తన ఇంట్లో తమలపాకులు సహా పలు రకాల పూల చెట్లు పెంచుతున్నాడు. వాటిలో బ్రహ్మ కమలం మొక్కలు కూడా ఉన్నాయి. ఈ పూవు ఏడాదికి ఒకసారి మాత్రమే ఆడి మాసంలో రాత్రి వేళ వికసిస్తుంది. ఆ ప్రకారం, అన్బు ఇంట్లో పెంచుతున్న బ్రహ్మ కమలం మొక్కకు సుమారు 10 పూలు గురువారం రాత్రి వికసించాయి. ఆడి మాసంలో వికసించే ఆ పూలను ఆశ్చర్యంగా చూస్తున్న ఆ ప్రాంత ప్రజలు, బ్రహ్మ కమలం పుష్పానికి పూజలు చేస్తున్నారు.



# తెలంగాణ ఫ్యూచర్ స్టేట్

-మొదటిపేజీ తరువాయి

తరం గ్రీన్ డేటా సెంటర్‌ను త్వరలో హైదరాబాద్‌లో నిర్మించనున్నట్టు ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్ సంస్థ ప్రకటించింది. తెలంగాణకు పెట్టుబడులు సమకూర్చేందుకు అమెరికాలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వివిధ కంపెనీల అధిపతులు, ప్రతినిధులతో చర్చలు జరిపారు. డాలస్, క్యాలిఫోర్నియా తదితర పట్టణాల్లో పర్యటించి రాబోయే దశాబ్ద కాలంలో ఫ్యూచర్ స్టేట్‌గా నిలవనున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. క్యాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. బిజినెస్' రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో టెక్ యూనీకార్న్ సీఈవోలను ఉద్దేశించి మాట్లాడారు. "అమెరికాలో నేను గమనించింది ఏమిటంటే.. ప్రతి రాష్ట్రానికీఒక ప్రత్యేక లక్ష్యం ఉంది. దాన్ని సూచించే ఒక నినాదం (ట్యాగ్‌లైన్) ఉంది. న్యూయార్క్ స్టేట్‌కి 'అవుటాఫ్ మెనీ.. వన్'.. టెక్సస్‌కు 'లోన్ స్టార్ స్టేట్'.. కాలిఫోర్నియాకు 'యురేకా' అనే నినాదాలున్నాయి. ఇవి నన్ను బాగా ఆకర్షించాయి. మన దేశంలో రాష్ట్రాలకు ఇటువంటి ప్రత్యేక నినాదాల్లేవు. తెలంగాణకు కూడా ఇలాంటి ట్యాగ్‌లైన్ ఒకటి పెట్టుకోవాలని అనిపించింది. మా లక్ష్యానికి అనుగుణంగా ఇక నుంచి తెలంగాణకు అటువంటి లక్ష్య నినాదం పెట్టుకుందాం. ఇకపై రాష్ట్రాన్ని 'తెలంగాణ.. ఫ్యూచర్ స్టేట్' అని పిలుద్దాం" అని పిలుపునిచ్చారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులతో రాష్ట్రానికి ఈ నినాదం పర్యాయపదంగా నిలుస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ వంటి లక్ష్యాలు తమ ముందు ఉన్నాయన్నారు. అందుకే యూనీకార్న్ ప్రతినిధులంతా తెలంగాణకు రావాలని ఆహ్వానం పలికారు. "మా రాష్ట్రానికి రండి. మీ భవిష్యత్తును ఆవిష్కరించుకోండి. అందరం కలిసి సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం" అని పిలుపునిచ్చారు. అలాగే, తన పర్యటనలో భాగంగా అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన హైదరాబాద్ 4.0 సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు తదితర ప్రణాళికల్లో భాగస్వామి కా వాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

**మీకు మంచి ప్రతిఫలం**

అమెరికాలో ఐటీ కంపెనీలు నడుపుతున్న వాళ్లు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టాలని, హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి డాల్‌సలో ఐటీ సర్వీస్ అలయన్స్ మీట్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. "మీరు పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్తులో మంచి పెట్టుబడిగా మారుతుంది. ఎన్నో ఏళ్లు కష్టపడి చరిత్రాత్మక హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనమంతా కలిసి ప్రపంచ స్థాయిలో నాలుగో సిటీని తయారు చేసుకుందాం" అని పిలుపునిచ్చారు. అయితే.. అమెరికాలోని అన్ని ప్రతిష్ఠాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా ఐటీ సర్వీసెస్ అలయన్స్ ఈ ఏడాది చివర్లో తమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అలయెన్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కూడా ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానించారు.

**హైదరాబాద్‌లో ఆమ్జెన్ రిసెర్చ్ సెంటర్**

అమెరికాలోని అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ త్వరలో హైదరాబాద్‌లో కొత్తగా రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాన్ని ప్రారంభించనుంది. హైటెక్ సిటీలో దీనిని ప్రారంభించనుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఆమ్జెన్ ఆర్ అండ్ డీ కేంద్రంలో కంపెనీ ఎండీ డేవిడ్ రీస్, నేషనల్ ఎగ్జిక్యూటివ్ సోమ్ చటోపాధ్యాయ సమావేశమై ఈ నిర్ణయం ప్రకటించారు. ఈ ఏడాది చివరి త్రైమాసికం నుంచి కార్యకలాపాలు ప్రారంభిస్తామని చెప్పారు. రేవంత్ మాట్లాడుతూ.. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆమ్జెన్ తమ ఆర్‌అండ్‌డి కేంద్రంగా హైదరాబాద్‌ను ఎంచుకోవటం గర్వించదగ్గ విషయమన్నారు. బయో టెక్నాలజీ రంగంలో హైదరాబాద్ ప్రాధాన్యం మరింత ఇనుమడిస్తుందని అభిప్రాయపడ్డారు. బయో టెక్నాలజీ రంగంలో తమ కంపెనీ 40 సంవత్సరాలుగా పని చేస్తోందని, వంద దేశాల్లో కార్యకలాపాలు విస్తరించి ప్రపంచంలోనే అగ్రగామి సంస్థగా గుర్తింపు సాధించామని ఆమ్జెన్ ఎండీ డాక్టర్ రీస్ అన్నారు.

**గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు..**

రాజధానిలో దశలవారీగా రూ.3,350 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నామని, 'నెక్స్ట్ జనరేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పవర్డ్ గ్రీన్ డేటా సెంటర్'ను నిర్మిస్తామని ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్ సంస్థ ప్రకటించింది. సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబుతో ఆ సంస్థ సీఈవో, చైర్మన్ వెంకట్ బుస్సా భేటీ అయ్యారు. అనంతరం తెలంగాణలో విస్తరణ ప్రణాళికలతో పాటు భారీగా పెట్టుబడులను ప్రకటించారు. ఆరమ్ సంస్థ నిర్ణయంపై సీఎం రేవంత్ సంతోషం వ్యక్తం చేశారు. గ్రీన్‌డేటా సెంటర్ ఏర్పాటుతో రాష్ట్రంలో భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.

**పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల స్థాయికి: మంత్రి శ్రీధర్ బాబు**

రాబోయే పదేళ్లలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ల (రూ.80లక్షల కోట్లు) స్థాయికి తీసుకుపోవాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకన్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్‌ను పునర్నిర్మించే వ్యూహంతో ఉన్నామని వివరించారు. హైదరాబాద్ త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్నాలజీ సెంటర్‌గా అవతరిస్తుందని చెప్పారు. టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూల వాతావరణం ఉందని, యునికార్న్ ప్రతినిధులు హైదరాబాద్‌ను సందర్శించాలని ఆహ్వానించారు.

# 'సుంకిశాల'.. సీఎం అసమర్థతే

-మొదటిపేజీ తరువాయి

పెట్టాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ప్రమాదంపై ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి సమాచారం లేదా? సమాచారం ఉండి ఉంటే అసెంబ్లీలో ఎందుకు ప్రకటన చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ది మూర?పు ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి అసమర్థత, చేతగానితనం చేవలేనితనం వల్లనే సుంకిశాల ప్రమాదం జరిగిందని మండిపడ్డారు. ప్రభుత్వం తప్పు లేకుంటే ఎందుకు వారంపాటు ప్రమాదాన్ని రహస్యంగా ఉంచారని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు రాగానే అసెంబ్లీలో సీఎం ప్రకటన చేశారని, సుంకిశాలపై ఎందుకు ప్రకటన చేయలేదని నిలదీశారు. ప్రభుత్వానికి ప్రమాదం విషయం తెలియదా? తెలిసినా ప ట్టించుకోలేదా? అని నిలదీశారు. ప్రభుత్వానికి విషయం తెలియలేదంటే సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ప్రమాదం గురించి సీఎంకు, ప్రభుత్వానికి సమాచారం తెలుసునని, వారంపాటు గోప్యంగా ఉంచారని మండిపడ్డారు. అధికారులు చెప్పినా వినకుండా గేట్లు అమర్చడంతో ప్రమాదం జరిగిందని ఆరోపించారు. అదృష్టవశాత్తు కూలీలు షిఫ్ట్ మారినప్పుడు ప్రమా దం జరిగిందని, లేకుంటే చాలా ప్రాణనష్టం జరిగేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంచి జరిగితే తమ ఘనత, చెడు జరిగితే బీఆర్‌ఎస్ తప్పు అంటూ తప్పుడు ప్రచారం చేసే చిల్లర ప్రయత్నాలు వద్దని హితవు చెప్పారు.

**కేసీఆర్ విజయాలను అంగీకరించలేక..**

ఎన్నికల్లో ప్రయోజనం కోసం కాళేశ్వరంపై చేసిన అడ్డగోలు వాదన వీగిపోయిందని, 12 లక్షల క్యూసెకుల వరద వచ్చినా ప్రాజెక్టు చెకుచెదరకుండా ఉన్నదని కేటీఆర్ పేర్కొన్నా రు. కాళేశ్వరం ప్రాజెక్టు నిజంగానే పూర్తిగా విఫలమైతే, ఇప్పుడు ఏవిధంగా రిజర్వాయర్లను నింపుతున్నదని ప్రశ్నించారు. 'వీళ్లకు సరుకు లేదు. సబ్జెక్ట్ లేదు. బరాజ్ గేట్లు ఎప్పుడు దించుతారో కూడా తెలియదు' అని మండిపడ్డారు. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోయడానికి ఇబ్బంది లేదని, ఇంత మంచి ప్రాజెక్ట్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇం జనీర్లే ఆవేదన వ్యక్తంచేస్తున్నారని చెప్పారు.

**జ్యుడీషియల్ విచారణ జరిపించాలి**

సుంకిశాల ప్రమాదంపై జ్యుడీషియల్ ఎంక్వైరీ వేయాలని, ఘటన స్థలంలోనే భట్టి విక్రమార్క పకటన చేయాలని కేటీఆర్ డి మాండ్ చేశారు. మేడిగడ్డ అంశంపై తాము జాప్యం చేయలేదని, ఎన్నికల కోడ్ ఉన్నా సరే ప్రమాదం జరిగిన విషయాన్ని చెప్పామని గు ర్తుచేశారు. ఘటన జరిగిన గంటల్లోనే లోపాలు సరిదిద్దుతామని ఎల్అండ్‌టీ చెప్పిందని, రహస్యంగా ఉంచాల్సిన అవసరం లేదని కేటీఆర్ స్పష్టంచేశారు. కానీ, సీఎం సుంకిశాల విషయాన్ని ఎందుకు దాచారని ప్రశ్నించారు. ప్ర మాదం జరిగినప్పుడు సీఎం హైదరాబాద్‌లో నే ఉన్నారని, ఆ మరునాడే దాని మీద పర్యవేక్షణ, సమీక్ష లేకుండా అమెరికా వెళ్లారని ఆరోపించారు. భట్టి విక్రమార ఇతరులపై త ప్పుడు ప్రచారాలు చేయొద్దని, ఒకవేళ సీఎం కు విషయం తెలియకపోతే ఆయనకు పరిపాలనపై పట్టు లేనట్టేనని కేటీఆర్ స్పష్టంచేశారు.

**సుంకిశాల చరిత్ర ఇది.**

మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాసర్‌రెడ్డి హయాంలో సుంకిశాల ప్రతిపాదన చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. అప్పట్లో తమకు అన్యాయం చేయొద్దంటూ రైతులు అడ్డుకోవడంతో ఎస్ఐ కూడా చనిపోయారని, గత ప్రభుత్వాల హయాంలో రెండు, మూడు దశ లు అంటూ ప్రతిపాదనలు తెచ్చారని వివరించారు. రైతులు మళ్లీ అడ్డుకోవడంతో ప్రాజెక్ట్ ఆగిపోయిందని చెప్పారు. ఆ తరువాత రైతు ల్లో విశ్వాసం నింపడంతో సుంకిశాలను అడ్డుకోలేదని తెలిపారు. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు ఎత్తిపోయాలంటే నాగార్జునసాగర్‌లో 510 అడుగుల నీటిమట్టం ఉంటే నే సాధ్యమవుతుందని, సుంకిశాలలో 462 అడుగులున్నా సరే నీళ్లు తీసుకోవచ్చని, రాబో యే 50 ఏండ్లలో హైదరాబాద్ నీటి అవసరాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టను కేసీఆర్ చేపట్టారని వివరించారు. నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్ ప్రజా ప్రతినిధులందరితో కలిసి దీనికి శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. మూడు పైప్‌లైన్ల ద్వారా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతున్నదని, కృష్ణానదికి మూడు, నాలుగేండ్లు వర ద రాకపోయినా డెడ్‌స్టోరేజీ నుంచి సుంకిశాల ద్వారా నీళ్లు తేవచ్చని చెప్పారు. ఓఆర్ఆర్ చు ట్టూ ఒక రింగ్ మెయిన్ చేయాలనే ఉద్దేశంతో గోదావరి, కృష్ణా నీళ్లు తీసుకొచ్చే ప్రయత్నం చేశామని కేటీఆర్ వివరించారు.

**మహానగరాల్లో కొరత కానీ,**

ఢిల్లీ, బెంగళూరు లాంటి మహానగరాల్లో భారీగా నీటి కొరత ఉన్నదని, నీళ్ల కోసం యుద్ధాలు జరిగే పరిస్థితి హైదరాబాద్‌లో లేదని కేటీఆర్ గుర్తుచేశారు. హైదరాబాద్‌కు తాగునీటి కొరత లేకుండా చేసేందుకే సుంకిశాల ప్రాజెక్ట్ చేపట్టామని వివరించారు.. సుంకిశాల పనులు చాలా వేగంగా పూర్తి చేశామని, ఒక మోటర్ ఫిట్టింగ్ పనులు మాత్రమే మిగిలిపోయాయని, 2024 వేసవికాలం నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం పనులను పెండింగ్‌లో పెట్టిందని మండిపడ్డారు. మొన్నటి ఎండకాలంలో హైదరాబాద్‌లో వాటర్ ట్యాంకర్లు తెప్పించుకోవాల్సిన దుస్థితి రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం మీద తీవ్ర విమర్శలు వచ్చాయని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీద కూడా విమర్శలు రావడంతో రెండు, మూడు నెలల క్రితం దున్నపోతు నిద్రవీడారని ఎద్దేవా చేశారు. ఆ తర్వాత అధికారులపై ఒత్తిడి పెట్టి ఆగమాగంగా పనులు చేపట్టారని, ఈ ప్రమాదం ఎందుకు జరిగిందనే అంశంపై జలమండలి అధికారితో వివరంగా మాట్లాడానని కేటీఆర్ తెలిపారు. 'సీతారామ ప్రాజెక్ట్ గురిం చి భట్టివిక్రమార్క బిల్డప్ ఇచ్చారు. ఆ ప్రాజెక్ట్‌ను చేపట్టింది, పూర్తి చేసింది కూడా కేసీఆరే. కేసీఆర్ పూర్తి చేసిన పథకాన్ని కాంగ్రెస్ పూర్తి చేసినట్టు చెప్పుకున్నా ప్రజలకు అన్ని విషయాలు తెలుసు' అని కేటీఆర్ పేర్కొన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు మహమూద్ అలీ, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే వివేకానంద పాల్గొన్నారు.

**పరిపాలన చేతకాక**

ఎస్సెల్బీసీ టన్నెల్ పనులను కూడా వేగంగా చేశామని, సాగునీటితోపాటు తాగునీటికి కూడా ప్రాధాన్యం ఇవ్వడంతోనే రైతులు ఆందోళన చేయలేదని కేటీఆర్ వివరించారు. పేర్లు మార్చడమేనా మార్పు అంటే? అని ప్రశ్నించారు. భట్టి విక్రమార్క తన ఆలోచనా విధానం మార్చుకోవాలని సూచించారు. తాము కూడా సుంకిశాలకు వెళ్లి అన్ని విషయాలు అకడ నుంచి వివరిస్తామని ప్రకటించారు. నీళ్ల విషయంలో కేసీఆర్‌కు పేరు వస్తదనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పరిపాలన రాక ప్రతి దానికి కేసీఆర్ మీద తప్పుడు ప్రచారం చేసున్నారు. హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ సరిగా లేదని, వారి బాకా ఊదే పత్రికలే శాంతిభద్రతల మీద కథనాలు రాస్తున్నాయని చెప్పారు.

# నిలువునా కూలిన సుంకేశుల రిటైనింగ్ వాల్

**నల్గోండ :** లంగాణలో అతిపెద్ద, అతి పురాతన సాగునీటి ప్రాజెక్టు నాగార్జున సాగర్. కృష్ణానదిపై దీనిని నిర్మించారు. ప్రాజెక్టు ఎగువన శ్రీశైలం, తుంగభద్ర జలాశయాలు ఉన్నాయి. కర్ణాటక ప్రభుత్వం తర్వాత కృష్ణా నదిపై అల్మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్లు నిర్మించడంతో నాగార్జున సాగర్‌కు వరద తగ్గిపోయింది. దీంతో ప్రాజెక్టు కొన్నేళ్లుగా నిండడం లేదు. మరోవైపు వేసవిలో డెడ్ స్టోరేజీకి చేరుతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌కు తాగునీరు అండం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని డెడ్ స్టోరేజీలో కూడా హైదరాబాద్‌కు తాగునీటిని తరలించేందుకు చేపట్టిన సుంకిశాల పంప్‌హౌస్ నిర్మాణం చేపట్టారు. పనులు జరుగుతున్నాయి. నాగార్జున సాగర్ నిండినా పంప్‌హౌస్‌లోకి నీళ్లు రాకుండా రక్షణగా కాంక్రీటు గోడ(రిటెయినింగ్ వాల్) నిర్మించారు. పది రోజులుగా సాగర్‌కు భారీగా వరద వస్తోంది. దీంతో పది రోజుల్లోనే ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి పూర్తిగా నిండింది. ఈ క్రమంలో ఆగస్టు 1న సుంకిశాల వద్ద పెద్ద ప్రమాదం తప్పింది. పంప్‌హౌస్ వద్ద నిర్మించిన రిటెయినింగ్ వాల్ నిలువునా కుప్పకూలింది. దీంతో సుంకిశాల పంప్‌హౌస్ నీటమునిగింది. నిత్యం వందమందికిపైగా కూలీలు పని చేసే ఆ ప్రదేశం కండ్ల ముందే క్షణాల్లో జలంలో కలిసిపోయింది. కూలీలు షిఫ్టు మారే సమయంలో ప్రమాదం జరుగడంతో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. ఆగస్టు ఒకటో తేదీన ఉదయం 6 గంటలకు ఈ ఘటన జరిగింది. జలమండలి అధికారులు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచారు. అర గంట ముందు.. ఆర గంట తర్వాతగానీ కూలి ఉంటే.. భారీగా ప్రాణ నష్టం జరిగేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.నాగార్జున సాగర్‌కు పది రోజులుగా నిత్యం 3 లక్షల క్యూసెక్కులకుపైగా వరద వస్తోంది. దీంతో జలాశయంలో నీటిబట్టం వేగంగా పెరిగింది. నీటిమట్టం కూడా భారీగా ఉన్న సమయంలో రక్షణ గోడ వెనక గేటును ఏర్పాటు చేసిం సొరంగాన్ని పూర్తిస్థాయిలో ఓపెన్ చేయడం వల్లనే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. గేటు ఏర్పాటు పనులు పూర్తిస్థాయిలో చేయలేదని తెలుస్తోంది. సాగర్‌లో నీటిమట్టం భారీగా తగ్గిన తర్వాతగానీ సుంకిశాల మరమ్మతులు మొదలయ్యేలా లేవు. ఎండకాలం వరకు పనులు చేపట్టే అవకాశం లేదని స్పష్టమవుతున్నది. హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం జలమండలి రోజుకు 270 మిలియన్ గ్యాలన్ల కృష్ణ జలాలను నాగార్జున సాగర్ నుంచి తరలించడం కోసం ఏఎమ్మార్పీ ద్వారా అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు ఎత్తిపోస్తారు. అక్కడి నుంచి కోదండాపూర్ వద్ద నిర్మించిన నీటిశుద్ధి కేంద్రంలో శు ద్ధి చేసిన తర్వాత పైప్‌లైన్ల ద్వారా నగరానికి తరలిస్తారు. అయితే నాగార్జునసాగర్‌లో కనీసంగా 510 అడుగుల నీటిమట్టం ఉంటేనే ఏఎమ్మార్పీ మోటర్ల ద్వారా నీటిని ఎత్తిపోయడం సాధ్యమవుతుంది. అందుకే తరచూ వేసవిలో అత్యవసర మోటర్ల ద్వారా నీటిని పంపింగ్ చేయాల్సిన పరిస్థితి.జలాశయ డెడ్‌స్టోరేజీ సుమారు 492 అడుగుల నీటిమట్టం నుంచి కూడా జలాలను తరలించేందుకు వీలుగా సుంకిశాల పథకాన్ని చేపట్టారు.

## పూడికతీతతో పూర్వస్థితి

-మొదటిపేజీ తరువాయి

సూచించింది. శుక్రవారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఉపసంఘం సమావేశం జరిగింది. పూడికతీతకు ఏయే చర్యలు తీసుకోవచ్చనే దానిపై నీటిపారుదల, మైనింగ్ శాఖలు సమగ్ర నివేదిక రూపొందించి, 14లోగా అందించాలని మంత్రివర్గం ఆదేశించింది. పూడిక వల్ల డ్యామ్ సేఫ్టీ సమస్యలు తలెత్తడంతోపాటు ఆయకట్టు తగ్గిపోతోందని, తాగునీటి అవసరాలపైనా దీని ప్రభావం పడుతుందని మంత్రులు పేర్కొన్నారు. ప్రాజెక్టుల్లో పూడికతీతకు పర్యావరణ అనుమతి అవసరంలేదని కేంద్రం చెప్పినందున..దానికనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. పూడికలో ఇసుక ఉంటే నిర్మాణ అవసరాలకు వినియోగించుకోవాలని, సారవంతమైన మట్టి ఉంటే రైతాంగానికి ఉచితంగా అందించాలని సూచించారు. పూడికను రైతులే స్వయంగా తీసుకెళ్లేలా విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు.

**35 టీఎంసీల నిల్వను కోల్పోయాయి!**

మహారాష్ట్ర, రాజస్థాన్‌లో వాణిజ్య అవసరాలకు ప్రయోగాత్మకంగా కొన్ని ప్రాజెక్టుల్లోని పూడికను వినియోగించుకుంటున్నారని అధికారులు మంత్రివర్గ ఉపసంఘానికి తెలిపారు. యంత్రాల సహాయంతో డ్రెడ్జింగ్ చేస్తూ పూడిక తీస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో జాతీయ హైడ్రాలజీ ప్రాజెక్టు (ఎన్‌హెచ్‌పీ) కింద 14 ప్రాజెక్టుల్లో పూడికపై అధ్యయనం చేయించగా.. 220 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు 35 టీఎంసీల నిల్వను కోల్పోయినట్లు తేలిందని నివేదించారు. ఏటా పూడిక తీతకు టెండర్లు పిలిచి ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగిస్తే.. ఇసుక తరలింపుతో ట్యాక్స్, సెస్, జీఎస్టీ, ఇతర రాయల్టీలతో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని అన్నారు. పూడిక వల్ల జలాశయాలు ఏటా 0-5 శాతం నిల్వలను కోల్పోతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 25 ఏళ్లకు పైగా నిండిన జలాశయాలున్నాయని, ప్రయోగాత్మకంగా కొన్నింట్లో పూడికతీత చేపట్టి.. ఆ తరువాత మొత్తం 159 జలాశయాల్లో అమలు చేస్తే ప్రయోజనం ఉంటుందని వివరించారు. సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ప్రాజెక్టులను మింగుతున్న పూడిక**

ఏటా వరదల సమయంలో జలాశయాల్లోకి నీటితోపాటు పూడిక వచ్చిచేరుతుండడంతో ప్రాజెక్టుల సామర్థ్యం ఏయేటికాయేడు తగ్గిపోతోంది. ఈ పూడిక.. ప్రాజెక్టుల ఆయుష్షును కూడా తగ్గిస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నిజాంసాగర్‌ను 1923లో అప్పటి నిజాం ప్రభుత్వం నిర్మించగా... ఈ ప్రాజెక్టు 1967 నాటికి 52.10 శాతం సామర్థ్యం కోల్పోయింది. అప్పట్లో నిజాంసాగర్‌కు ఎగువన ప్రాజెక్టులే లేకపోవడంతో వచ్చే వరద పూడికతో సహా జలాశయంలో చేరడంతో ప్రాజెక్టు సామర్థ్యం సగానికి పైగా తగ్గింది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2016లో నిర్మించిన ర్యాలివాగు సామర్థ్యం 43.30 శాతం మేర తగ్గింది. శ్రీశైలం ప్రాజెక్టు 1976లో అందుబాటులోకి రాగా... 45 ఏళ్లలో పూడిక కారణంగా 29.96 శాతం మేర నీటినిల్వ సామర్థ్యం కోల్పోయింది. ఇక నాగార్జునసాగర్ 23.52 శాతం నిల్వ సామర్థ్యం తగ్గింది. మొత్తంగా రాష్ట్రంలో 929 టీఎంసీల సామర్థ్యం కలిగిన 159 భారీ రిజర్వాయర్లు ఉండగా.. 220 టీఎంసీల సామర్థ్యం కలిగిన 14 ప్రాజెక్టుల్లో పూడికపై అధ్యయనం చేయించారు. ఇందులో ఈ ప్రాజెక్టుల సామర్థ్యం 35 టీఎంసీల మేర కోల్పోయిందని గుర్తించారు. ప్రాజెక్టుల్లో పూడిక చేరకుండా చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, నదీ తీర ప్రాంతాలు కోతకు గురికాకుండా మొక్కల పెంపకం వంటి చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ నిపుణులు సూచిస్తున్నా.. ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో వాటిని పూడిక మింగుతోంది. ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన(పీఎంకేఎసవై) మార్గదర్శకాల ప్రకారం ఒక టీఎంసీ సామర్థ్యం కలిగిన రిజర్వాయర్ నిర్మించాలంటే భూసేకరణ, నిర్మాణ ఖర్చులు కలిపి రూ.162 కోట్లు అవుతాయని లెక్క ఉంది. ఈ లెక్కన రాష్ట్రంలో ఎన్‌హెచ్‌పీ కింద అధ్యయనం చేసిన జలాశయాలు రూ.5670 కోట్ల మేర నష్టపోయాయి.


## కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోచుకుంది

-మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. రాబోయే కొద్ది రోజుల్లో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు ఉన్నా అధిగమిస్తామని అన్నారు. లక్షా 75 వేల ఎకరాలు సాగులోకి మొదటి విడతలో తీసుకురాబోతున్నామని చెప్పారు. రైతుల రుణమాఫీ చేశామని తెలిపారు. రూ.లక్షా 50 వేల నుంచి 2లక్షల వరకు బ్యాంకులో రుణం ఉన్న అన్నదాతలకు మాఫీ చేస్తామని, రూ.31వేల కోట్లు రైతులకు ఇచ్చే పరిస్థితి లేదని.. అయినా రైతుల ప్రభుత్వం కాబట్టి రుణమాఫీ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ. 2లక్షలకు పైగా రుణాలు దాటిన రైతులు నగదు చెల్లించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తామని అన్నారు. మొదటి విడతగా 4లక్షల ఇళ్లు అందజేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న ఇళ్లను పూర్తి చేస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డుల కోసం పేదలు ఎదురు చూస్తున్నారన్నారు. హెల్త్ కార్డు... తెల్లరేషన్ కార్డులు త్వరలోనే ఇస్తామని ప్రకటించారు. ధరణీ అనే భూతంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానికి మోక్షం కల్పిస్తామని తెలిపారు. అద్భుతమైన రెవెన్యూ చట్టం తీసుకుని రాబోతున్నామని స్పష్టం చేశారు. 80 వేలు పుస్తకాలు చదివిన దొరవారు సూచనలు చేస్తే పరిశీలించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం ప్రతి ఒక్కరి కలను నెరవేరుస్తుందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ భూమి, నిధులు దుర్వినియోగం కాకుండా కాపాడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## ఆగస్టు 15న రైతులను రుణ విముక్తి చేస్తాం..

-మొదటిపేజీ తరువాయి



లక్షన్నర వరకు రుణం ఉన్న వాళ్ళందరికి నేరుగా 12289 కోట్లు 16.29 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేశామని తెలిపారు. రెండు లక్షల వరకు ఆగష్టు 15లోపు చేస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఆగస్ట్ 15లోపు రుణాలు వైరాలో భారీ రైతు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. వైరా నుంచి ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులకు రుణ విముక్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారని.... కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టడం కోసం వైరా సభలో రైతులు పండుగ లాగా పాల్గొని మన రైతాంగ సోదరులు మంచి సందేశం ఇచ్చేలా సభ జరుపుతామన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో రుణ మాఫీ ఒక్కటే కాదు... రైతు భీమాకి సంబంధించి ఒక వెయ్యి , 500 కోట్లు రైతుల తరుపున ప్రభుత్వం కడుతుందన్నారు. క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ కూడా చేస్తున్నామన్నారు. రైతులు కట్టాల్సిన రూ.1,350 కోట్లు కడుతున్నామని వెల్లడించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72 వేల కోట్లు కేటాయించామన్నారు. పండే ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఉద్యానవన పంటలు, డ్రిప్, సింప్లన్‌కు ఆధునీకరణకు నిధులు మంజూరు చేశామన్నారు. రూ.1,450 కోట్లతో పూర్తి చేసే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి సీతారామ పేరు పెట్టి కేసీఆర్ ప్రభుత్వం రూ.23 వేల కోట్లుకు పెంచి దోపిడీ చేసిందని ఆరోపించారు. ఆనాటి నుంచి కాంగ్రెస్ ఖండిస్తూ వస్తోందన్నారు. రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టినా ఒక ఎకరాకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రుల సమక్షంలో రివ్యూ చేశామన్నారు. తక్కువ ఖర్చుతో నీళ్ళు పారించే విధానంతో అతి తక్కువ ఖర్చుతో కేవలం రూ.75 కోట్లతో లక్షన్నర ఎకరాలు పండించేలా సీతారామ ప్రాజెక్ట్ లింకు కెనాల్‌తో పనులు చేశామన్నారు. ఎన్ఎస్‌పీ లింకు , వైరా కెనాల్‌కు లింకు కలపటమే రేపటి కార్యక్రమమని... ఇదీ మా నిబద్ధతకు తార్కాణం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం.



**చేవెళ్ల, , శుభ తెలంగాణ :** శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎల్లయ్య శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం లో బాగంగ నాలుగవ రోజు గ్రామం లో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి తనికి చేసి నీరు నిలిచిన తొట్టి లను , రోడ్ పక్కన మురిగిపోయిన వ్యర్ధ పదార్థాలను ,కుళ్లిపోయిన వస్తువుల నివారణను చేపట్టారు. అనంతరం ఎల్లయ్య మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఎవరు మలేరియా , డెంగ్యు మరియు వివిధ వైదులకి బానిసలు కాకుండా జాగ్రత్తలు తీసుకుంటునాము అని అన్నారు.అనంతరం మొక్కలను నాటారు.ఈ కార్యక్రమం లో ఎపిఒ భీమయ్య ,సిసి సుధాకర్ ,పంచాయతీ సెక్రటరీ ఎల్లయ్య ,మహిళా సంఘ అధ్యక్షులు,సెక్రటరీ సభ్యులు మరియు పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక భాధ్యత: రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్



**చేవెళ్ల , శుభ తెలంగాణ :** మొక్కలను నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శు క్రవారం శంకర్పల్లి మున్సిపల్ పరిధి బుల్కాపూర్ 4, 5 వార్డులలో వనమహోత్సవం కార్యక్రమం జరిగింది. అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ తో కలిసి మొక్కలను నాటి నీరు పోశారు. అనంతరం పట్టణ పరిధిలోని డంపింగ్ యార్డును అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షణ చేపట్టితే పచ్చదనంతో పాటు ఆక్సిజన్ లభ్యమవుతుందన్నారు. వర్షాకాలంలో ప్రభావితమయ్యే వైరల్ ఫీవర్ మరియు ఇత%ఎ%ర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి



**చేవెళ్ల , శుభ తెలంగాణ :** నాగుల పంచమిని పురస్కరించుకోని శుక్రవారం శంకర్‌పల్లి మండలంలోని దేవాలయాలు శుక్రవారం మహిళలతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజాము నుంచే మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప, శివాలయం, సాయిబాబా, పోచమ్మ దేవాలయల ఆవరణలో ఉన్న పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ముఖ్యంగా హనుమాన్ దేవాలయంలోని శివాలయం భక్తులతో కిటకిటలాడింది. మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ బుల్కాపూర్ రేణుక ఎల్లమ్మ ఆలయంలో, మూడవ వార్డు కౌన్సిలర్ రాధాబాలకృష్ణ విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలి...

**రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్**



**వికారాబాద్, శుభ తెలంగాణ:** న్యాయవాదులపై జరుగుతు న్న దాడుల నుంచి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకురావాలని రాష్ట్ర బీసీ కమిషన్ మెంబెర్ శుభప్రద్ పటేల్ అన్నారు. జనగామలో న్యాయవాదులపై దాడికి నిరసనగా వికారాబాద్ బార్ కౌన్సిల్ అద్వర్యం లో న్యాయవాదులు చేస్తున్న నిరసన దీక్షకు శుభప్రద్ పటేల్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ... ఇటీవల న్యాయవాదులపై ప్రతి చిన్న విషయానికీ దాడులు జరుగుతున్నాయని, దాడుల నుంచి న్యాయవాదు లకు సరైన భద్రత ఉండాల్సిన అవసరం ఉందని, ఇందు కోసం ప్రత్యేక చట్టాన్ని ప్రభుత్వాలు తీసుకురావాల్సిన అవ సరం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవాదుల పాత్ర కీలకమైందని, ప్రజల హక్కులను కాపాడేందుకు ప్రతి నిత్యం ప్రజల పక్షాన పోరాడే న్యాయవాదుల పై దాడి సరికాదని శుభప్రద్ పటేల్ తెలిపారు. ఈ క్రమంలోనే సాయంత్రం దీక్ష చేస్తున్న న్యాయవాదులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.

ఈ కార్యక్రమంలో .. ప్రెసిడెంట్ అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కయ్యుమ్, జనరల్ సెక్రెటారీ వెంకటేష్ సీనియర్ న్యాయవాదులు కమల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బస్వరాజు, సంపూర్ణ ఆనంద్, యాదవ్ రెడ్డి, మాధవ్ రెడ్డి, నారాయణ,వసుంధర, జగన్, కిరణ్ పటేల్,రఫీ, మహేశ్వర రెడ్డి, శ్రీనివాస్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి...

రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్.





**చేవెళ్ల , శుభ తెలంగాణ:** మొక్కలు నాటి ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు, శుక్రవారం శంకర్పల్లి మండలంలోని మొకిలా గ్రామంలో రైతు వేదిక దగ్గర ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తో కలిసి మొక్కలను నాటారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిఅన్నారు, ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి రమాదేవి, ఏపీవో నాగభూషణం, ఏ పి ఎం భీమయ్య, మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, సామాజిక కార్యకర్త ఉపాధ్యాయులు పాప గారి ఆశీర్వాదం, ఐబీఎస్ విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు వసతి గృహములను సక్రమంగా పర్యవేక్షణ చేయాలి....





**తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్, శుభ తెలంగాణ:** వికారాబాద్ నియోజకవర్గ వసతిగృహ సలహా సంఘం సమావేశము శుక్రవారం వికారాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ మరియు బిసి సంక్షేమ శాఖల వసతి గృహముల యొక్క నూతన విద్యార్థుల ప్రవేశముల కొరకు సమావేశము నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు మరియు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ అయినటువంటి గౌరవనీయులు శ్రీ ప్రసాద్ కుమార్ హాజరు అయినారు వీరితోపాటు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి %చీ%. మల్లేశం , వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కే, ఉపేందర్ మరియు షెడ్యూల్ తెగల అభివృద్ధి అధికారి శ్రీ కమలాకర్ రెడ్డి మరియు నియోజకవర్గంలోని వివిధ మండలాల ఎంపీడీవోలు తహసీల్దారులు ఎంఈఓ లు మరియు నియోజకవర్గంలోని వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొనడం జరిగింది. నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ మరియు బిసి వసతి గృహంలోని విద్యార్థుల యొక్క ఖాళీలను పూర్తి చేయడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో గౌరవనీయులు స్పీకర్ కొన్ని సూచనలు చేయడం జరిగింది అవి వసతి గృహంలోని మౌలిక వసతులు సక్రమంగా ఉండేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు అందించే అన్ని రకముల సదుపాయములు వసతులు సకాలంలో అందించేటట్లు చర్యలు తీసుకోవాలి జిల్లా స్థాయి డివిజన్ స్థాయి అధికారులు వసతి గృహములను సక్రమంగా పర్యవేక్షణ చేయాలి వసతి గృహం విద్యార్థులు అందరూ చదువు విషయంలో కూడా వసతి గృహ సంక్షేమ అధికారులు వ్యక్తిగత శ్రద్ధ వహించాలి మరియు ఆరోగ్యము మానసిక వికాసము అభివృద్ధి గురించి కూడా అవగాహన కల్పించాలి అని పేర్కొన్నారు.

## మైనర్లు వాహనం నడిపితే వారి ప్రాణాలకి ప్రమాదం: చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం




**చేవెళ్ల, శుభ తెలంగాణ :** మైనర్లు వాహనాలు నడపరాదని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి ఫతేపూర్ బ్రిడ్జి దగ్గర మైనర్లకు, డ్రైవర్లకు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని మైనర్లు నడపరాదని, 18 సంవత్సరాలు నిండకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. డ్రైవర్లు అందరూ కచ్చితంగా యూనిఫామ్ ధరించాలన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. సెల్ ఫోన్లు మాట్లాడుతూ రోడ్లు దాటొద్దని తెలిపారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేనియెడల కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ఆత్మీయ వీడ్కోలు సమావేశం

**ఉపాధ్యాయులు నాగమణి ఆధ్వర్యంలో నిర్వహణ..**

**ఇకనుండి ఆమెనే ప్రధానోపాధ్యాయురాలు..**



**వికారాబాద్, శుభ తెలంగాణ:** సర్పన్ పల్లి ప్రాథమికొన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న నాగమణి తమ పాఠశాల ఉపాధ్యాయుల శుక్రవారం బృందానికి ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. బదిలీపై వెళ్లిన గత ప్రధాన ఉపాధ్యాయులు బాలకిషన్, రమేష్, స్రవంతి, మహబూబ్ లకు ఆవిడ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకిషన్ మాట్లాడుతూ పాఠశాల పట్ల తన అనుబంధాన్ని అందరితో పంచుకున్నారు. అనంతరం నాగమణి టీచర్ కి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుగా బాలకిషన్ చార్జ్ ఇవ్వడం జరిగింది. దీంతో శనివారం నుంచి పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నాగమణి టీచర్ విధులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ మీడియం టీచర్ నసీమ్, ఏఏపీసి చైర్మన్, సిఆర్పి రవి, అంగన్వాడీ టీచర్ అనంతమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణాన్ని మరింత అభివృద్ధికి కృషి చేస్తా

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**



**వేములవాడ, శుభ తెలంగాణ :** పట్టణాన్ని మరింత అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వీటిడీఏ వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ,నిధులు రూ. 30 లక్షలతో రాజరాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా నూతనంగా తీర్చిదిద్దే పనులకు, వేములవాడ లోని మురుగు నీరు రాజన్న ఆలయ గుడి చెరువులో కలవకుండా వేములవాడ మున్సిపల్ నిధులు రూ. 3 కోట్లతో నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మున్సిపల్ ఛైర్పర్సన్ రామతీర్థపు మాధవి తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం వీటిడీఏ నిధులు రూ. 2 కోట్లతో వేములవాడ ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎకరం విస్తీర్ణంలో పార్క్, ఈ సందర్భంగా పార్క్ లో ఏర్పాటు చేసిన ఫౌంటెన్ ను నిర్మించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాజన్న ఆలయ సమీపంలో ఉన్న అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు ఒక ఫౌంటెన్ ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ఒక మినీ పార్కు లాగా ఏర్పాటు చేస్తామని వివరించారు.గుడి చెరువులో కలుస్తున్న మురుగునీరు పట్టణ అవతలి వైపు నుండి తీసుకుపోవడానికి రూ.మూడు కోట్లతో నేడు భూమి పూజ చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. రాజన్న ఆలయానికి 50 కోట్ల నిధులు.మొదటి ప్రాధాన్యతలో ఆలయ విస్తరణ చేపడతామని, ఇటీవలే రాజన్న ఆలయానికి 50 కోట్ల నిధులను కేటాయించామని చెప్పారు. రాజన్న ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాం. వీలైనంత త్వరలో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. గతంలో నేను శృంగేరి పీఠం ని దర్శించుకున్న సమయాన రాజన్న ఆలయ అభివృద్ధిపై వారితో చర్చించానని గుర్తు చేశారు.ఈ సందర్భంగా పార్క్ లో ఏర్పాటు చేసిన ఆట బొమ్మలు, పరికరాలు ప్రభుత్వ విప్, కలెక్టర్ అందరితో కలిసి పరిశీలించారు. పార్క్ ఆవరణలో ఆధునిక టెక్నాలజీతో టాయిలెట్స్ పురుషులు, మహిళల కోసం రెండు వేరువేరుగా నిర్మించాలని, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, స్నాక్స్ కోసం స్టాల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు. పట్టణంలోని చిన్నారులకు మార్నింగ్, ఈవినింగ్ వాకర్స్ కు ఎంత ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్ రావు, కమిషనర్ అన్వేష్, వీటీడీఏ సెక్రటరీ అన్సారీ, తహసిల్దార్ అర్బన్ మహేష్ కుమార్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్రా, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వన మహోత్సవ మొక్కల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**147 హెక్టార్లలో సింగరేణి ఆర్జి 3 ద్వారా మొక్కలు పెంపకం**

**రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని సింగరేణి ఆర్జి 3 లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**కమాన్‌పూర్, శుభ తెలంగాణ :** వన మహోత్సవం క్రింద నాటే మొక్కల సంరక్షణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని సింగరేణి ఆర్జి 3 పరిధిలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఆర్జి 3 బొగ్గు బ్లాక్ పరిధిలో నర్సరీని కలెక్టర్ సందర్శించి మొక్కల పెంపకం విధానాన్ని తనిఖీ చేశారు. వన మహోత్సవం కార్యక్రమం కింద చేపట్టిన మొక్కల పెంపకం లక్ష్యాలు, వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం కింద ప్రస్తుతం సంవత్సరంలో సింగరేణి ఆర్జీ 3 పరిధిలో 147.6 హెక్టార్లలో మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దీనికి అనుగుణంగా ఓబి వద్ద 23 హెక్టార్లు , బ్లాక్ ప్లాంటేషన్ కింద 121.6 హెక్టార్లు, అవెంజర్ ప్లాంటేషన్ కింద 3 కిలోమీటర్ల మేర మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించి ఇప్పటి వరకు 70 వేల 480 మొక్కలు నాటడం జరిగిందని అన్నారు.వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేర మొక్కలు నాటి వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి పరిధిలో గ్రీనరీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, పచ్చదనం పెంపోందించడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని, దీనిపై మరింత ఫోకస్ తో పని చేయాలని కలెక్టర్ సూచించారు.ఆర్జీ 3 పరిధిలో ఇప్పటివరకు 616 హెక్టార్ల స్థలంలో దాదాపు 10 లక్షల పైగా మొక్కలు నాటడం జరిగిందని, వీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి నర్సరీ ద్వారా అవసరమైన మొక్కలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అనంతరం రత్నాపూర్ గ్రామంలోని ఓపెన్ కాస్టింగ్ వద్ద మొక్కలు నాటేందుకు గుర్తించిన స్థలంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సింగరేణి అధికారులు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, సింగరేణి ఆర్ జి 3 జనరల్ మేనేజర్ సుధాకర్ రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం నిరంతరం జరగాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఆదర్శంగా నిలవాలి**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి, శుభ తెలంగాణ :** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిరంతరం జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18, 19 వార్డుల ప్రధాన కూడలిలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావుతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమన్ని అధికారులు, ప్రజల సహకారంతో జిల్లాలో విజయవంతంగా అమలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఐదు రోజులే కాకుండా నిరంతరం జరగాలని సూచించారు. ప్రజలు ఇండ్ల పరిసరాలు, గ్రామాలు, మున్సిపాలిటీలో ప్రతి ఇంటిలో మొక్కలు నాటి సంరక్షిస్తే పచ్చదనం ఏర్పడి మంచి వాతావరణం నెలకొంటుందని కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... ప్రతి ఇంటిలో కచ్చితంగా మొక్కలు నాటి చిన్నపిల్లల మాదిరి చెట్లను కాపాడితే అవి తిరిగి మనల్ని కాపాడతాయని అన్నారు. వానాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనం పెంచి ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యం

**ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగలం..**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**రాజన్న సిరిసిల్ల , శుభ తెలంగాణ:** స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలి.శుక్రవారం రోజున సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ సందర్శించి స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్టేషన్ లో పకడ్బందీగా 5ఎస్ అమలు చేయాలని అధికారులకు ఎస్పీ సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటుగా పకడ్బందీగా 5ఎస్ అమలు చేయడం జరుగుతుందని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నట్ల యితే ఎలాంటి రోగాల బారిన పడకుండా ప్రజాలకు సమర్ధవంతమైన సేవలు అందించగలం అని పోలీస్ అధికా రులకు, సిబ్బంది పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా చెట్లను నాడాలని సూచించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, నమోదు అవుతున్న కేసుల వివరాలు, నమోదైన పలు కేసులు రికార్డ్ లు, స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించా లని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, ఎస్.ఐ లు శ్రీనివాస్,సిబ్బంది ఉన్నారు.

## బస్సు ఆపలేదని కండక్టర్‌పైకి పాము విసిరిన వృద్ధురాలు

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** చెయ్యెత్తినా ఆర్టీసీ బస్సును ఆపలేదని ఓ వృద్ధురాలు నానాహంగామా చేసింది. అధిక మోతాదులో మద్యం సేవించి, మత్తులో తూగు తూ ఖాళీ బీరు సీసాతో బస్సు అద్దం పగలగొట్టింది. తన వెంట తీసుకొచ్చిన పాము ను బస్సు కండక్టర్‌కి విసిరింది. ఈ షాకింగ్ హైదరాబాద్ విద్యానగర్‌లో ప్రధాన రహదారిపై గురువారం సాయంత్రం చోటు చేసు కుంది. సీఐ జగదీశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం. హైదరాబాద్‌లోని నగరం లోని దమ్మాయిగూడకు చెందిన బేగం అలియాస్ ఫాతిమా బీబీ అలియాస్ అసీం (65) గురువారం సాయంత్రం విద్యానగర్ చౌరస్తాలో దిల్‌సుఖ్‌నగర్ డిపోకు చెందిన 107 ఎ/ఒ నంబర్ బస్సును ఆపేందుకు చెయ్యెత్తింది. అదే సమ యంలో బస్సు సికింద్రాబాద్ నుంచి ఎల్బీనగర్ వైపునకు వెళ్తోంది. విద్యానగర్ బస్టాప్ తర్వాత సిగ్నల్ ఫ్రీ లెఫ్ట్ వద్ద బస్సు తిరుగుతున్నప్పుడు సదరు మహిళ బస్సు ఆపేందుకు ప్రయత్నించింది. అయితే అది మూలమలుపు కావటం, రద్దీగా ఉన్న కారణంగా డ్రైవర్ అక్కడ బస్సు ఆపలేదు. దీంతో ఆగ్రహించిన ఆ వృద్ధురాలు తన వద్ద ఉన్న ఖాళీ బీరు సీసాను బస్సు పైకి విసిరింది. దీంతో బస్సు వెనుక అద్దం పగిలి పోయిం ది. గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును ఆపాగా,అదే బస్సులో విధులు నిర్వ హిస్తోన్న మహిళా కండక్టర్ స్వప్న కిందకు దిగి ఆమెను పారిపోకుండా గట్టిగా పట్టుకుంది. తప్పించుకోవడానికి ఆమె ప్రయత్నిం చినా సాధ్యపడ లేదు. దీంతో బేగం తన వద్ద ఉన్న సంచిలో పాము ఉందంటూ కండక్టర్‌ను బెదిరించింది. అయినా కండక్టర్ బెదరక పోవడంతో.. సంచిలో ఉన్న నాలుగు అడుగుల పొడవున్న పామును జెర్రిపోతు బయటికి తీసి కండక్టర్‌పైకి విసిరింది. అది స్వప్న ఒంటిమీద పడి నేలపైకి జారిపోయింది. సదరు మహిళ ఊహించని చర్యకు ప్రయాణికులు, స్థానికులు భయంతో పరుగులు తీశారు. నల్లకుంట పీఎస్‌లో ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చేశారు.

## అడవుల పెంపుకు కృషి చేయాలి...

## ఎమ్మెల్యే కోరం కనకయ్య...

**భద్రాద్రి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో అటవీశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు మునిసిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, డిఎస్పీ చంద్రబాను, ఎఫ్ డి ఓ వెంకన్న, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు... ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ద్విచక్ర వాహన ర్యాలీలో ప్రజాప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు... అనంతరం ఇల్లందు నేచర్ పార్క్ కోరగుట్ట ప్రాంతంలో ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ అధికారులు మొక్కలను నాటారు.. అనంతరం ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ... వనాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఒకనాడు పచ్చని అడవులతో స్వచ్ఛమైన గాలి లభించే పరిస్థితి ఉందని నేడు అడవులు తగ్గి ఆక్సిజన్ కొనుక్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రిలియన్స్ పేరిట మోసం

**భద్రాద్రి కొత్తగూడెం, శుభ తెలంగాణ :** ఇల్లందు పట్టణం రెండవ వార్డ్ కు చెందిన విశ్రాంత సింగరేణి ఉద్యోగి కందగట్ల బిక్షపతి కి రిలయన్స్ లోన్ పేరిట తన ఫోన్కు ఓ లింకు వచ్చింది. ఆ లింకును నొక్కిన తర్వాత రిలయన్స్ కంపెనీ ప్రతినిధులమని , మీ సిబిల్ స్కోర్ లోనుకు సరిపోయేంత లేదని చెప్పడంతో, మూడు దఫాలుగా వారు పంపించిన క్యూఆర్ కోడ్ కు ఫోన్ పే ద్వారా బిక్షపతి రూ.36,500 పంపించాడు. ఇంకా 18 వేల రూపాయలు పంపిస్తే పది నిమిషాలలో 3 లక్షల రూపాయల లోను మీ ఎకౌంట్లో జమ అవుతాయని మళ్లీ రిలయన్స్ లోన్ పేరిట ఫోన్ రావడంతో.. మోసపో యానని గ్రహించిన బిక్షపతి1930 కి కాల్ చేయగా వారి సూచన మేరకు, గురువారం రాత్రి ఇల్లందు సైబర్ క్రైమ్ పోలీసులకు బాధితుడు బిక్షపతి ఫిర్యాదు చేశాడు..

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

**మణుగూరు , శుభ తెలంగాణ:** ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను మణుగూరు డివిజన్ వ్యాప్తంగా ఆదివాసి జేఏసీ,కుల సంఘాలు ఘనంగా జరుపుకున్నారు. మణుగూరులోని హనుమాన్ టెంపుల్ నుండి ఆదివాసీ జేఏసీ సంఘాలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లోని కొమరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా డోలు వాయిద్యాలు కొమ్ము నృత్యాలు ఆకట్టుకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గిరిజన కొమ్ము నృత్యాలో పాల్గొని ఉత్తేజపరిచారు.

## కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిది

**ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేసిన దుద్దిల్ల శ్రీనుబాబు**




**మంథని , శుభ తెలంగాణ:** కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిదని,దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందటానికి ప్రధాన కారణం యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేస్తున్న కృషి కారణమని కాంగ్రెస్ పార్టీ యువ నేత, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు అన్నారు శుక్రవారం పట్టణములో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేశారు. కేక్ కట్ చేసి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీను బాబు యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మే 30వ తేదీన మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను శ్రీను బాబు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన ప్రతి ఒక్కరు క్రమశిక్షణ కల్గిన నాయకునిగా ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.గత పది సంవత్సరాలు పార్టీ అధికారం లేనప్పుడు పార్టీ అభ్యున్నతి కోసం యూత్ కాంగ్రెస్ నాయకులు చాలా కష్ట పడ్డారని గుర్తి చేశారు. ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలోని మహా లక్ష్మి ఆలయంలో దుద్దిల్ల శ్రీను బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు.నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మహాలక్ష్మి దేవిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జెమినీ గౌడ్, ఆర్ల నాగరాజు, బండ కిషోర్ రెడ్డి, బర్ల శీను, యూసఫ్ లల్లు, సాదలశ్రీకాంత్, తాటి శ్రీధర్, పోరండ్ల రంజిత్, దాడి క్రాంతి, ఎరుకల సురేష్, మంథని మున్సిపల్ చైర్మన్ పెండు రామా సురేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయిలి ప్రసాద్, పోలు శివ, ఓడ్నాల శ్రీనివాస్, పేరవేణ లింగయ్య యాదవ్, మంతెన సత్యం, ఆరెల్లి కిరణ్ గౌడ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో సౌకర్యాలు

## కల్పనకు ప్రతిపాదనలు అందించాలి

**జయశంకర్ భూపాలపల్లి , శుభ తెలంగాణ:** గురుకుల, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయపు మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సిపిఓ, ఎస్సి సంక్షేమ, గురుకుల , బిసి, మైనార్టీ, జ్యోతి బా పూలే, విద్యా, పంచాయితి రాజ్, విద్యుత్,మిషన్ భగీరథ, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ శాఖల వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పనకు మండల ప్రత్యేక అధికారులు, ఆయా శాఖల సంక్షేమ అధికారులు, ఎంపీడిఓలు, తహసీల్దార్లు, ప్రిన్సిపాల్స్ ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. గోడలు తడవడం విద్యుత్ ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, విద్యుత్ అధికారులు తనిఖీ నిర్వహించి విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. బుధవారం నిర్వహించిన సంక్షేమ అధికారులు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పలు సమస్యలు తన దృష్టికి తెచ్చారని తెలిపారు. లో ఓల్టేజి విద్యుత్ సమస్య పరిష్కారానికి టు ఫేజ్ సరఫరా ఉన్న వసతి గృహాలకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలన్నారు.. మిషన్ భగీరథ ద్వారా ప్రతి గురుకుల, సంక్షేమ పాఠశాలలకు మంచినీరు సరఫరా చేయాలని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా ఆర్. ఓ ప్లాంట్ లను ఏర్పాటు చేయాలని, సోలార్ వాటర్ హీటర్లు, సోలార్ సిస్టమ్, గురుకుల పాఠశాలలో ప్రహారీ గోడ, భవనలాలులో లికేజీలు, కిచెన్ షెడ్, ఫెన్సింగ్, గేట్లు, ఏర్పాటుకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కిటికీలు, తలుపులు, మరుగు దొడ్లు మరమ్మత్తులకు, నూతన నిర్మాణా లకు ప్రతిపాదనలు అందజేయాలని ఆదేశించారు. ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్న హాస్టళ్లకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత యజమానులదేనని యజమానుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు

# ప్లాస్టిక్ బాటిళ్లలోని నీరు తాగితే రక్తపోటే!



మన గ్రహం అనేక విషయాల వల్ల కలుషితమైంది. వాటిలో ఒకటి మైక్రోప్లాస్టిక్స్. మన ఆహారం, నీటి సరఫరాలో ఎక్కువ భాగం కనిపించని ప్లాస్టిక్ చిన్న కణాలు ఉన్నాయి. ఇవి మానవులకు అత్యంత హానికరమైన పదార్థాలలో ఒకటిగా పేర్కొనబడ్డాయి. ఇది మన ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఇకపోతే తాజాగా, మైక్రోప్లాస్టిక్స్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం.. ప్లాస్టిక్ సీసాల నుండి తాగడం ద్వారా మైక్రోప్లాస్టిక్‌లు రక్తప్రవాహంలోకి ప్రవేశించడం వల్ల రక్తపోటు పెరుగుతుందని కనుగొన్నారు. ఇవి గుండె ఆరోగ్యం, హార్మోన్ అసమతుల్యత, క్యాన్సర్ లాంటి సమస్యలతో ముడిపడి ఉన్నాయి. ఈ కొత్త అధ్యయనాన్ని ఆస్ట్రియాలోని డానుబే ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో మెడిసిన్ విభాగం నిర్వహించింది. దీన్ని మైక్రోప్లాస్టిక్స్ జర్నల్ లో ప్రచురించబడింది . పరిశోధకుల బృందం ప్లాస్టిక్ సీసాలో నీటిని తాగే వారిని., తాగని వారి రక్తపోటు విషయంపై పరిశోధనలు చేసినప్పుడు ఈ విషయాన్నీ కనుగొన్నారు. ఇక ఈ పరిశోధనల సమయంలో అద్భుతమైన పోకడలు గమనించబడ్డాయి. అధ్యయనం ఫలితాలు మొదటిసారిగా, ప్లాస్టిక్ వాడకం తగ్గింపు రక్తపోటును తగ్గించగలదని సూచిస్తున్నాయి. బహుశా రక్తప్రవాహంలో ప్లాస్టిక్ కణాల పరిమాణం తగ్గడం వల్ల కావచ్చు అని బృందం అధ్యయనంలో రాసింది. ప్లాస్టిక్ వినియోగం తగ్గడంతో రక్తపోటు తగ్గుతుందని కనుగొన్న వాటి ఆధారంగా, రక్తప్రవాహంలో ఉన్న ప్లాస్టిక్ కణాలు అధిక రక్తపోటుకు దోహదం చేస్తాయని మేము ఊహిస్తున్నామని చెప్పారు. ప్లాస్టిక్ బాటిళ్లలో ప్యాక్ చేసిన పానీయాలకు దూరంగా ఉండాలని వారు తేల్చారు. కొన్ని సంవత్సరాల క్రితం, శాస్త్రవేత్తలు సీసాలలో ప్యాక్ చేసిన ద్రవాల ద్వారా ప్రతి వారం 5 గ్రాముల మైక్రోప్లాస్టిక్‌లు మానవుల రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తున్నాయని కనుగొన్నారు. మైక్రోప్లాస్టిక్‌లు శరీరంలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి వివరించిన మార్గాలలో పంపు నీటిని మరిగించడం, ఫిల్టర్ చేయడం లాంటి చేయడం వల్ల మైక్రోప్లాస్టిక్స్ (నానోప్లాస్టిక్స్) ఉనికిని దాదాపు 90 శాతం తగ్గించగలవు అని నిర్ధారణ చేసారు.

# పిజ్జాలు, బర్గర్లు తింటున్నారా?



కొంతమంది ఇంట్లో భోజనం తక్కువ. బయట జంగ్ ఫుడ్ తినడం ఎక్కువ. అందులో మరీ ముఖ్యంగా పిజ్జాలు, బర్గర్లు తింటూ ఎంజాయ్ చేస్తుంటారు. ఈ ఫుడ్ తోనే మొత్తం కడుపు నింపుకుంటారు.. ఇంట్లో మంచి ఆహారాన్ని వదిలేసి మరీ ఇలాంటి ఆహారాలను తినేవారి సంఖ్య ఎక్కువ అవుతుంది. పానీపూరీలు, చాట్ లు, పఫ్స్, కేకులు అంటూ ఇంట్లో నుంచి కాలు బయటపెడితే అందులోనూ ఫ్రెండ్స్ కలిస్తే ఇక కడుపుకు కుస్తీనే అన్న విధంగా ఉంటుంది. బిర్యానీల గురించి పక్కన పెడితే పిజ్జా బర్గర్ల ఫ్యాన్స్ కూడా విపరీతంగా పెరుగుతున్నారు. ఆరోగ్యం గురించి ఆలోచించకుండా మరీ ఇలాంటి ఫుడ్ ను ఎక్కువ తింటున్నారు. అయితే ప్రతిరోజు పిజ్జాలు, బర్గర్లు తింటే మీరు ఫుల్ రిస్క్ లో ఉన్నట్టే అంటున్నారు నిపుణులు. పిజ్జాలు, బర్గర్లు బాగా టేస్టీ బాగుంటుంది కాబట్టి వీటికి ఫ్యాన్స్ ఎక్కువ. అయితే టేస్టీగా ఉన్నాయని ప్రతి ఒక్క పదార్థాన్ని తింటే కచ్చితంగా అనారోగ్య బారిన పడాల్సిందే. వీటిలో అధికంగా కొవ్వులు, చక్కెర స్థాయిలు ఉంటాయి. వీటి కారణంగా హార్మోన్ల అసమతుల్యత చోటు చేసుకుంటుంది అంటున్నారు నిపుణులు. ప్రతిరోజు పిజ్జాలు బర్గర్లు తినే వాళ్ళల్లో ఆరోగ్యపరంగా చాలా మార్పులు వస్తాయట. అంతేకాదు శరీరం పైన తీవ్ర ప్రభావం చూపిస్తుందని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. బర్గర్లు తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోతాయి. ఒకేసారి ఎక్కువ క్యాలరీలు ఉత్పత్తి జరిగి శరీరంలోని కణాల పైన ఆక్సీకరణ ఒత్తిడిని పెంచుతాయి. అందుకే ఈ పిజ్జాలు, బర్గర్లకు ఎంత దూరం ఉంటే అంత మంచిది అంటున్నారు నిపుణులు. బర్గర్ తినే వాళ్ళల్లో ఊబకాయం వస్తుందట. చాలామంది బర్గర్లలో రెడ్ మీట్ పెట్టి అమ్ముతూ ఉంటారు. దీన్ని తినడం వల్ల సంతృప్త కొవ్వులు శరీరంలో అధికంగా చేరుతాయి. దీంతో చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఇలా పెరిగిన చెడు కొలెస్ట్రాల్ లిపో ప్రోటీన్స్ స్థాయిలను పెంచుతుంది. చిన్న వయసులోనే గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి ప్రమాదాలను తెచ్చిపెడుతున్నాయి ఈ జంక్ ఫుడ్ లు. బర్గర్లు, పిజ్జాలు తినేవాళ్ళల్లో ఇన్సులిన్ నిరోధకత జరుగుతుంది. దీంతో వీరికి డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఇక తరచుగా పిజ్జాలు బర్గర్లు తినే అమ్మాయిలలో చిన్న వయసులోనే పీరియడ్స్ వస్తుందట. మరికొందరిలో ఒబెసిటీ సమస్య తలెత్తుతుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. పిజ్జాలు, బర్గర్లు వంటి జంక్ ఫుడ్స్ అలవాట్ల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోతుంది. అంతేకాదు హార్మోన్ల అసమతుల్యత ఏర్పడి ఈస్ట్రోజన్ స్థాయిలు పెరుగుతాయి. ప్రతిరోజు పిజ్జాలు, బర్గర్లు తినేవారిలో అధిక రక్తపోటు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. దీంతో బీపీ టాబ్లెట్లను రోజు వాడాల్సి వస్తుంది. దీర్ఘకాలంలో పిజ్జాలు, బర్గర్లు తినేవారి మూత్రపిండాలలో రాళ్లు కూడా వస్తాయట. ఇక ఎన్నో రకాల వ్యాధులకు ఇవి కారణంగా మారుతాయి అని హెచ్చరిస్తున్నారు.

## లవంగం నీటితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..




మనం చేసే వంటకాలలో లవంగాలను ఉపయోగిస్తుంటాము. ఎందుకంటే వీటిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. దీని వలన చిగుళ్ల సమస్య, దగ్గు, జలుబు వంటి సమస్యలు రాకుండా చేస్తుంది. అయితే, లవంగం నీటిని తాగడం వలన మన శరీరానికి కలిగే ప్రయోజనాలు గురించి ఇక్కడ తెలుసుకుందాం.. లవంగం నీటిని తాగడం వల్ల బ్లడ్ లో షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేస్తుంది. వీటిని రోజూ తీసుకోవడం వలన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పంటినొప్పితో ఇబ్బంది పడే వారికి ఇది మంచి మెడిసిన్ లా పని చేస్తుంది. మధ్యాహ్న భోజనం తర్వాత ఈ నీటిని తాగడం వల్ల గ్యాస్ వంటి సమస్యలు రాకుండా చేస్తుంది. అలాగే జీర్ణక్రియ పని తీరును కూడా మెరుగుపరుస్తుంది. భోజనం చేసిన రెండు గంటలు లవంగం టి తీసుకోవడం వలన మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. నోటి దుర్వాసనతో మాట్లాడలేక ఇబ్బంది పడేవారు వారం రోజుల పాటు నాలుగు లవంగాలు నములుతూ ఉండండి. ఇలా చేయడం వలన కొంత కాలానికి మొత్తానికి ఉపశమనం కలుగుతుంది.

# వర్షాకాలంలో మొక్కజొన్నలాగిచేస్తున్నారా?



ప్రస్తుతం వర్షాకాలం సమయంలో బాగా అందుబాటులో దొరికే వాటిలో చాలామంది ప్రజలు మొక్కజొన్నతో సహా వివిధ రకాల రుచికరమైన ఆహారాలను ఆస్వాదించడానికి ప్రయత్నిస్తుంటారు. కార్న్ అని కూడా పిలువబడే ఈ మొక్కజొన్న, ప్రపంచవ్యాప్తంగా అనేక ఆహారాలలో ప్రధానమైనది. అంతేకాదు అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. వర్షాకాలంలో మీ ఆహారంలో మొక్కజొన్నను చేర్చడం వల్ల మీ ఆరోగ్యానికి ఎందుకు ప్రయోజనకరంగా ఉంటుందో అనేక కారణాలను ఒకసారి చూద్దాం. పోషకాలు పుష్కలంగా: జొన్నలో విటమిన్లు ఎ, బి, ఇ వంటి ముఖ్యమైన పోషకాలు, అలాగే మెగ్నీషియం ఇంకా పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మొత్తం ఆరోగ్యం కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అధిక ఫైబర్: మొక్కజొన్న డైటరీ ఫైబర్ యొక్క అద్భుతమైన మూలం. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహించడానికి, ఇంకా మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇంకా కొన్ని దీర్ఘకాలిక వ్యాధులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. గుండె ఆరోగ్యానికి మంచిది: క్రమం తప్పకుండా మొక్కజొన్న తినడం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. మొక్కజొన్నలో యాంటీఆక్సిడెంట్లు, ఇతర సమ్మేళనాలు ఉంటాయి. ఇవి గుండె, రక్త నాళాలను రక్షించడంలో సహాయపడతాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: మొక్కజొన్నలో బీటా కెరోటిన్, విటమిన్ సి వంటి యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇన్ఫెక్షన్లు, అనారోగ్యాల నుండి శరీరాన్ని రక్షించడానికి సహాయపడతాయి. మీ ఆహారంలో మొక్కజొన్నను చేర్చడం వర్షాకాలంలో మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. బరువు తగ్గడానికి: పిండి పదార్థాలతో కూడిన కూరగాయలగా ప్రసిద్ధి చెందినప్పటికీ, మొక్కజొన్నను మితంగా తినేటప్పుడు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మొక్కజొన్న లోని ఫైబర్ కంటెంట్ మీకు ఎక్కువసేపు కడుపు నిండుగా అనిపించడానికి సహాయపడుతుంది. అతిగా తినే అవకాశాలను తగ్గిస్తుంది.

# కోడిగుడ్డు ఎంతసేపు ఉడక బెట్టాలి..?




నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఎవరికీ కూడా ఆరోగ్యం గురించి పట్టించుకునే సమయమే లేకుండా పోయింది అన్న విషయం తెలిసిందే. డబ్బు సంపాదించాలనే ఆశ తప్ప ఇక ఆరోగ్యాన్ని బాగా చూసుకోవాలి అని ఎవరు ఆలోచించడం లేదు. చివరికి ఎన్నో అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకొని.. ఇక సంపాదించిన డబ్బులు మొత్తాన్ని కూడా హాస్పిటల్లో ఖర్చులకు పెడుతూ ఉండడం చూస్తూ ఉన్నాం అని చెప్పాలి. అయితే ఈ మధ్యకాలంలో కొంతమంది ఆరోగ్యం పై కాస్త శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇలా ఆరోగ్యం గురించి పట్టించుకునే ప్రతి ఒక్కరు కూడా ప్రతి రోజు గుడ్డును తినడం చేస్తూ ఉంటారని విషయం తెలిసిందే. అయితే చిన్నలు పెద్దలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా రోజు ఒక గుడ్డును తీసుకోవడం కారణంగా ఎన్నో ఆరోగ్య సమస్యలను తొలగించవచ్చు అని నిపుణులు కూడా సూచిస్తూ ఉంటారు. అయితే కోడిగుడ్డులో ఎన్నో పోషకాలు ఉంటాయని.. అందుకే ప్రతి ఒక్కరు కూడా గుడ్లు తప్పకుండా రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని చెబుతూ ఉంటారు నిపుణులు. మరి ముఖ్యంగా ఎదిగే పిల్లలకు కోడిగుడ్డు ఎంతో మేలు చేస్తుంది అని అంటూ ఉంటారు. కాగా ఎంతోమంది ఇలా కోడిగుడ్డు తింటూ ఉంటారు. కానీ ఆ కోడి గుడ్డును ఎంతసేపు ఉడకబెడితే మంచిది విషయంపై మాత్రం పెద్దగా అవగాహనతో ఉండరు. దీంతో కొంతమంది తక్కువ సమయం మాత్రమే కోడిగుడ్లను ఉడకబెట్టడం లాంటివి చేస్తూ ఉంటారు. అయితే దీనిపై నిపుణులు ఏమంటున్నారంటే.. కోడి గుడ్డును రెండు మూడు నిమిషాలు ఉడకబెట్టి తినడం వల్ల ప్రయోజనం ఉండదు అంటూ చెబుతున్నారు. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం రోజుకు ఒక గుడ్డు తీసుకుంటే సరిపోతుంది. డయాబెటిస్ రోగులు అధిక కొలెస్ట్రాల్ ఉన్నట్లయితే ఒకటి కంటే ఎక్కువ గుడ్లు తినొచ్చుట. అయితే కోడిగుడ్లు 12 నుంచి 15 నిమిషాల పాటు వేడి నీటిలో ఉడికించాలి. అలా ఉడకబెట్టిన తర్వాతే గుడ్లు తింటే మంచిది అని చెబుతున్నారు. తక్కువసేపు ఉడకపెడితే అటు గుడ్డులో ఉండే పచ్చ తెల్ల సొనా బాయిల్ అవ్వదు అంటున్నారు నిపుణులు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో నీళ్లు తాగుతున్నారా..



ఉదయం నిద్రలేచిన వెంటనే ఖాళీ కడుపుతో నీళ్లు తాగాలని పెద్దల చెప్పడం మీరు వినే ఉంటారు. అయితే ఇలా ఎందుకు చేయాలో తెలుసా? ఇది చాలా మంచి అలవాటు. ఖాళీ కడుపుతో నీటిని తాగడం ద్వారా రోజును ప్రారంభించడం వల్ల కలిగే ప్రయోజనాలను మీరు నమ్మలేరు. ఇలా చేస్తే రోగనిరోధక శక్తి మెరుగుపడడమే కాకుండా అనేక వ్యాధుల నుంచి ఈ అలవాటు మిమ్మల్ని రక్షిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. జీవక్రియ కూడా పెరుగుతుంది. మొటిమలు, మచ్చలు, ముడతలు వంటి సమస్యలను తొలగించడంలో కూడా సాయపడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నీరు తాగితే బరువు తగ్గే వీలుంది. ఉదయాన్నే టీ లేదా కాఫీ తాగే అలవాటును మార్చుకుని నీళ్లు తాగితే చాలా ప్రయోజనాలు లభిస్తాయి. ఖాళీకడుపుతో ఉదయం నిద్రలేచిన వెంటనే గోరువెచ్చని నీటిని తీసుకుంటే సులభంగా బరువు తగ్గొచ్చు. వేడి నీటిలో నిమ్మరసం, తేనెను కొంచెం కలిపి తాగొచ్చు. ఇలా చేస్తే శరీరంలో ఉండే కొవ్వు వేగంగా తగ్గుతుంది. గోరు వెచ్చని నీటిని తాగితే జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగిస్తుంది. మీరు తరచుగా గ్యాస్, అసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటే ఇలా ఉదయాన్నే గోరువెచ్చని నీటిని తాగాలి. ఉదయం నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో నీళ్లు తాగడం వల్ల శరీరం మాత్రమే కాకుండా చర్మం కూడా హైడ్రేట్‌గా ఉంటుంది. ఇది మెరిసే చర్మాన్ని అందించడంలో మీకు సహాయపడుతుంది, ఇది శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది కాబట్టి. ఇది మొటిమలు, ముఖంపై మచ్చల నుంచి కూడా ఉపశమనాన్ని అందిస్తుంది. ఖాళీ కడుపుతో నీరు తాగడం వల్ల జీర్ణక్రియ ప్రక్రియ మెరుగుపడుతుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన మలినాలు సులభంగా తొలగిపోతాయి. ఇతర వ్యక్తులతో పోలిస్తే ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో నీరు త్రాగే వారిలో కిడ్నీలో రాళ్ల సమస్యలు తక్కువగా కనిపిస్తాయి. గోరువెచ్చని నీటితో రోజు ప్రారంభించడం వల్ల రోజంతా ఎనర్జిటిక్ గా ఉంటారు. ఇది శరీరాన్ని ఎక్కువసేపు హైడ్రేట్‌గా ఉంచుతుంది. రాత్రిపూట నీరు త్రాగకుండా ఉండే గ్యాప్‌ను కూడా కవర్ చేస్తుంది. అయితే నీరు త్రాగిన తర్వాత కనీసం అరగంట వరకు ఏమీ తినకూడదు. తాగకూడదు.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110